RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ తల్లి
తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:14 FRIDAY ,JUNE 12,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :14 శుక్రవారం, జూన్ 12, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మున్సిపల్, శాతవాహన విశ్వవిద్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



ఈ నెలాఖరులో నూతన కలెక్టరేట్ సీఎం చేతుల మీదుగా ప్రారంభం.

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వ విద్యాల యంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని మిగతా2లో

## ఖమ్మం సాగునీటి ప్రాజెక్టులపై తుమ్మల ప్రత్యేక దృష్టి..

♦మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన అధికారులతో సమీక్ష..
♦ప్రాజెక్టు పనుల వేగవంతానికి ఆదేశాలు.. ♦రెండు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని స్పష్టీకరణ.. 2



## ఢిల్లీలో ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

- నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం అనంతరం ప్రత్యేక సమావేశం
- తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ
- వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో జరిగిన నీతి ఆయోగ్ భేటీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. నీతి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశం ముగిసిన అనంతరం వీరిద్దరి మధ్య ఈ ప్రత్యేక భేటీ జరిగింది. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ప్రధాని మోదీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో 'వికసిత్ భారత్ 2047' లక్ష్యంతో నీతి ఆయోగ్ సమావేశం నిర్వహించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మిగతా2లో

## కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు

### 'టీఆర్ఎస్'పై ముప్పేట దాడి

- కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'కు పేరు చిక్కులు
- 'టీఆర్ఎస్' పేరు తమదేనంటూ అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్
- మహారాష్ట్రకు చెందిన ఓ పార్టీ కూడా అదే పేరు కోసం దరఖాస్తు
- కవిత పార్టీ పేరుపై ఈసీకి వందలాది ప్రజా అభ్యంతరాలు
- వివరణ ఇచ్చేందుకు ఎన్నికల సంఘాన్ని కలవనున్న కవిత ప్రతినిధులు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**కవిత ప్రతిపాది ంచిన కొత్త రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)కు ఆరంభంలోనే అడ్డంకులు ఎదురవుతు న్నాయి. పార్టీ పేరు చుట్టూ తీవ్ర వివాదం నెలకొనడంతో, ఈ అంశం 2లో

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు



- తొలి దశలో 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు కొత్త భవనాలు నిర్మిస్తున్నట్టు పొంగులేటి వెల్లడి
- దీని ద్వారా శిథిలావస్తలో ఉన్న భవనాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వెల్లడి
- భవనాల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాల తో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు మిగతా2లో



ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి

## భద్రతే లక్ష్యం

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై గురువారం ఎర్రమంజిల్ జలసౌధలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, 2లో

## పనిచేయుని సీఎంకు ఇన్నిక్యాంపు కార్యాలయాలు ఎందుకు?



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, 2లో

## తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ రగడ



- ఓటర్లు తమ నియోజకవర్గాల్లోనే ఓటు వేసేలా చూడటమే దీని లక్ష్యమని వెల్లడి
- తెలంగాణలో బీజేపీ ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని వ్యాఖ్యలు

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ఇప్పుడు రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. ఈ అంశంపై బీజేపీని విమర్శిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వివరాలు2లో




## ప్రజా సంక్షేమంలో ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మిగతా2లో

## అమెరికా దాడిలో ముగ్గురు భారత నావికుల మృతి..



2

## హైదరాబాద్-ముంబై మధ్య బుల్లెట్ ట్రైన్

-ఈ ప్రాంతాల మీదుగా జర్నీ..
కేంద్రం నుంచి బిగ్ అప్డేట్

వివరాలు12లో



## మున్సిపల్, శాతవాహన విశ్వవిద్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి:అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రారంభో త్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనం తరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయా లను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత వాతావరణం, విశాలమైన కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండేసేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాను పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, లా కాలేజీ, ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని చెప్పారు. గతంలో నిలిచిపోయిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఆరోగ్య రంగంలో కరీంనగర్‌ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను కూడా త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. మానేరు రివర్ ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్‌యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంలో ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయినిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి మద్దతు ధరతో నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం 1 లక్ష 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈ సంవత్సరం నిర్ణీత తేదీకి ముందుగానే 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని,అకాల వర్షాల దృష్ట్యా రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.జిల్లా అధికార యంత్రాంగం,పోలీస్ శాఖ సమన్వయంతో లారీలు,హమాలీల సమస్యలు లేకుండా కొనుగోలు ప్రక్రియ విజయవంతం చేయడం అభినందనీయ మని తెలిపారు.మహిళల సంక్షేమం,ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ మహిళల గౌరవాన్ని పెంపొందించే విధంగా మహిళ శక్తి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణ సదుపాయం కల్పించి వివిధ వ్యాపారాలలో ప్రోత్సహించడం జరుగుతుందని, ఆర్ టి సి అద్దె ఒప్పందంతో మహిళ సంఘాలకు బస్సులు అందించి అదనపు ఆదాయం పొందే విధంగా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, సోలార్ పవర్ ప్లాంట్ లు వంటి అనేక వ్యాపారాలలో మహిళలను భాగస్వామ్యులను చేయడం జరుగుతుందని,ఆర్ టి సి బస్సుల ద్వారా ఒక్కొక్క బస్సుకు 70 వేల రూపాయల ఆదాయం చేకూరుతుందని తెలిపారు. మహిళలు వ్యాపార రంగంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం చెన్నూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ లో 25 వేల మంది జనాభా ఉన్నారని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ లో 5 పడకలతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాలకు కిడ్నీ వ్యాధిగ్రస్తులు వెళ్లకుండా స్థానికంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా 23 మంది వైద్యులతో పాటు సిబ్బందిని నియమించి వైద్య పరికరాలు, ఫర్నిచర్ సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.10 పడకలతో ఐసీయూ ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని, త్వరలోనే ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందని, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకురావడం జరిగిందని,సి సి రోడ్లు, మురుగు కాలువలు, సోలార్ హైమాస్ లైట్ల ఏర్పాటుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి దాదాపు 2 వేల మది విద్యార్థులకు విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, డిగ్రీ కళాశాల అభివృద్ధి కొరకు 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ లో పోచమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని,కూరగాయల,మాంసపు ఉత్పత్తుల మార్కెట్ ఏర్పాటు చేసి వ్యాపారులకు అవకాశం కల్పించ డంతో పాటు ప్రజలకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజక వర్గంలో 2 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వృత్తి విద్య నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 30 కోట్ల రూపాయలతో నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టి ఇంటింటికి త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ ప్రాంతంలో 15 సంవత్సరాల వరకు నీటి కరువు లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. మున్నూరు కాపు, ముదిరాజ్, మెరుగు, పద్మశాలి,అంబేద్కర్, మైనారిటీలకు కమ్యూనిటీ హాల్ ల ఏర్పాటుకు నిధులు అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, 2వ విడతలో నియోజకవర్గానికి 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పట్టణ ప్రాంత ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేసి 1 సంవత్సర కాలంలో టెండర్ ప్రక్రియ,నిర్మాణం చేపట్టి త్వరగా పనులు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. 100 పడకల ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేపట్టి భవిష్యత్తు తరాలలో మార్పు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.విద్యా రంగంలో కేంద్ర నివేదికలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో,ఇన్ఫ్రాస్ట్రక్చర్ లో మొదటి స్థానంలో ఉందని చెప్పేందుకు గర్వపడుతున్నామని తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో 5 వేల మంది విద్యార్థులు చేరారని తెలిపారు. బస్తీ దవాఖానాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని,మాత శిశు ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది, వైద్య పరికరాల ఏర్పాటుతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారని, వాక్సినేషన్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం చెన్నూర్ మున్సిపల్ కార్యాలయానికి మంజూరైన 4చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించారు. ఒక్కొక్క వాహనం 10 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో 8 వాహనాలు కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం అందిన వాహనాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పనిచేయని సీఎంకు ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు?

-మొదటిపేజీ తరువాయి: రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు? అని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృథా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

## అమెరికా దాడిలో ముగ్గురు భారత నావికుల మృతి..

-మొదటిపేజీ తరువాయి:ఒమన్ తీరానికి సమీపంలో అమెరికా బలగాలు జరిపిన దాడిలో ముగ్గురు భారత నావికులు మరణించినట్లు కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. తొలుత వీరు గల్లంతైనట్లు సమాచారం వచ్చినా ఇప్పుడు వారి మరణాన్ని అధికారికంగా ధ్రువీకరించారు. ముగ్గురిలో ఇద్దరి మృతదేహాలు మాత్రమే ఇప్పటివరకు లభ్యమైనట్లు తెలిపారు. పలావు జెండాతో ప్రయాణిస్తున్న సెటెబెల్లో ఆయిల్ ట్యాంకర్‌పై ఈ దాడి జరిగినట్లు సమాచారం. నౌకలో మొత్తం 28 మంది సిబ్బంది ఉండగా వారిలో 24 మంది భారతీయులు ఉన్నారు. మిగిలిన వారిలో ఇద్దరు పాకిస్థాన్‌కు చెందిన వారు, ఓ ఉక్రెయిన్ పౌరుడు, ఓ రష్యా పౌరుడు ఉన్నారు. దాడి తర్వాత 21 మంది భారత నావికులను సురక్షితంగా రక్షించారు. అయితే డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్ కనిపించకుండా పోయారు. తాజాగా వీరు మరణించినట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన సోనోవాల్.. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రక్షించిన సిబ్బందిని వెంటనే స్వదేశానికి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మృతదేహాలను కూడా త్వరగా భారత్‌కు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఇరాన్ చమురు రవాణాపై అమల్లో ఉన్న ఆంక్షలను ఉల్లంఘించిందనే ఆరోపణలతో అమెరికా సెంట్రల్ కమాండ్ ఈ నౌకపై దాడి చేసినట్లు తెలుస్తోంది. హర్మూజ్ జలసంధి మీదుగా ప్రయాణించే సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. నౌకను నిలిపివేసేందుకు కచ్చితత్వంతో కూడిన ఆయుధాలను ఉపయోగించినట్లు అమెరికా వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘటనను భారత్ తీవ్రంగా ఖండించింది. భారతీయులు ప్రయాణిస్తున్న నౌకపై దాడి జరగడం ఆందోళన కలిగించే విషయమని తెలిపింది. ఉద్రిక్త పరిస్థితులు మరింత పెరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చింది. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధిని పిలిపించి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. మృతదేహాలను కూడా త్వరగా భారత్‌కు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు.

## ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే లక్ష్యం..

-మొదటిపేజీ తరువాయి: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై గురువారం ఎర్రమంజిల్ జలసౌధలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని నీటిపారుదల ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. సీతమ్మసాగర్, సీతారామ ప్రాజెక్టులతో పాటు జిల్లాలోని అన్ని ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన ప్రయోజనాలు అందిస్తామని చెప్పారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల విడుదల వంటి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి ప్రాజెక్టుల పూర్తి దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మం జిల్లా భవిష్యత్తును మార్చే కీలక ప్రాజెక్టుగా నిలుస్తుందని, పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించడంతో పాటు పాత ఆయకట్టును స్థిరీకరించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, సాగునీటి విస్తరణే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రధాన లక్ష్యాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. రైతుల అభ్యున్నతి కోసం అవసరమైన ప్రతి ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు..

-మొదటిపేజీ తరువాయి: కవిత ప్రతిపాదించిన కొత్త రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)కు ఆరంభంలోనే అడ్డంకులు ఎదురవుతున్నాయి. పార్టీ పేరు చుట్టూ తీవ్ర వివాదం నెలకొనడంతో, ఈ అంశం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'టీఆర్ఎస్' అనే పేరును ఇతరులకు కేటాయించవద్దంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) పలు వైపుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ వివాదంలో ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'టీఆర్ఎస్' అనే పేరు 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్రతో, ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ తమ పార్టీని ప్రజలు 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని, కాబట్టి ఆ పేరును వేరొకరికి కేటాయించవద్దని కోరుతూ ఈసీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. మరోవైపు, కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' అనే సంస్థ కూడా 'టీఆర్ఎస్' అనే పేరు కోసం ఈసీకి దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు దరఖాస్తు చేసినట్లు తెలియవచ్చింది. ఇవి మాత్రమే కాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటన ఆధారంగా సుమారు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఈసీకి అందినట్లు సమాచారం. అదే సమయంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో పార్టీ కూడా 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త నామాన్ని వాడటంపై అభ్యంతరం తెలుపుతూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది.

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

-మొదటి పేజీ తరువాయి:ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తొలి దశలో భాగంగా 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఒకే నమూనాలో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాల సమస్యకు దీని ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తుది డిజైన్లను ఖరారు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని విమర్శించిన మంత్రి, తాము కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేశామని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ రగడ

-మొదటి పేజీ తరువాయి:కేవలం రాజకీయ లబ్ధి కోసమే విపక్షాలు ఈ అంశాన్ని రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. సిద్ధిపేట జిల్లా కుక్కునూరుపల్లి మండలం మత్పల్లిలో జరిగిన పార్టీ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. గతంలో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగినప్పుడు బీజేపీ పూర్తి స్థాయిలో మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మాత్రం విపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. "కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఈ ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. దీని ప్రధాన ఉద్దేశం ఒక్కటే.. ఓటర్లు తమకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గాల్లోనే ఓటు వేసేలా చూడటం, పారదర్శకతను పెంచడం" అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని, అందుకే ప్రజలు తమను నమ్ముతున్నారని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం.. రెండూ రైతులను, విద్యార్థులను, ఉద్యోగులను వంచించాయని ఆరోపించారు.

## ఢిల్లీలో ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

-మొదటి పేజీ తరువాయి:ఈ ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు. మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాలు పెంపు, ఉపాధి కల్పన, ఆరోగ్యం వంటి అంశాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు.

## ఖమ్మం సాగునీటి ప్రాజెక్టులపై తుమ్మల ప్రత్యేక దృష్టి..

-మొదటి పేజీ తరువాయి: ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగునీటి అవసరాలను తీర్చి, వ్యవసాయ అభివృద్ధికి బాటలు వేసే కీలక ప్రాజెక్టుల పూర్తికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల సమస్యలను ఇప్పటికే లేఖ ద్వారా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. తాజాగా గురువారం హైదరాబాద్ జలసౌధలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నీటి పారుదల అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం ఇంచార్జ్ మంత్రి వాకటి శ్రీహరి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో సాగునీటి విస్తరణ, వ్యవసాయాభివృద్ధి, నీటి భద్రతకు కీలకమైన సీతమ్మసాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు, సీతారామ ఎత్తిపోతల పథకంలోని జూలూరుపాడు టన్నెల్, వెంకమ్మ చెరువు వరద ప్రవాహ కాలువ, పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణ, ఎస్ఆర్ఎల్‌పీ ప్యాకేజీ--10 భూసేకరణ అంశాలపై విస్తృతంగా చర్చించారు.

**సీతమ్మసాగర్‌కు అనుమతుకు అడ్డంకులు...**

36.57 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మితమవుతున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులు సుమారు 60 శాతం పూర్తయ్యాయని, అయితే ఎన్‌జీటీ వ్యవహారం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో పనులు నిలిచిపోయాయని మంత్రి ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7.85 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు 282 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎన్‌జీటీ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**జూలూరుపాడు టన్నెల్‌కు ప్రాధాన్యం...**

సీతారామ ఎత్తిపోతల పథకంలో కీలక భాగమైన జూలూరుపాడు టన్నెల్ పనులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, ఈ పనులు పూర్తయితే ఇల్లందు, ఖమ్మం, పాలేరు ప్రాంతాలకు సాగునీటి ప్రయోజనం కలుగుతుందని మంత్రి వివరించారు. భూసేకరణ, అటవీ శాఖ అనుమతుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

**వెంకమ్మ చెరువు కాలువకు రూ.8 కోట్లు...**

2008లో ప్రారంభమైన వెంకమ్మ చెరువు వరద ప్రవాహ కాలువ ఇంకా పూర్తికాకపోవడంతో గిరిజన రైతులు, ఆయకట్టు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 72 ఎకరాల భూమిని రైతులు ఇచ్చేందుకు అంగీకరించిన నేపథ్యంలో భూసేకరణ కోసం రూ.8 కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాలువ పూర్తయితే ఐదు మైనర్ ఇరిగేషన్ చెరువులు నిండి పరిసర గ్రామాలకు ప్రయోజనం చేకూరనుంది.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి:
సీఐటీయూ పిలుపు

తెలంగాణ పత్రిక దమ్మపేట జూన్ 11

దమ్మపేట :- గ్రామపంచాయతీ కార్మికులకు గుదిబండగా మారిన మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్ చేశారు. ఈ నెల 12న కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దమ్మపేట మండలంలోని మందలపల్లి గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం గురువారం



నిర్వహించారు. ఈ సందర్భంగా మురహరి రఘు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచడంతో పాటు వారి సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.దఅలాగే గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా అమలు కాలేదని విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం దశలవారీ ఉద్యమంలో భాగంగా నిర్వహిస్తున్న కలెక్టరేట్ ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికులు విజయలక్ష్మి, నరసమ్మ, భవాని, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలి

మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు బీజేపీ నేతల వినతి

మేడ్చల్, జూన్ 11(తెలంగాణ పత్రిక):-

పేద మరియు మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వంటిమామిడిలోని ఆర్వీఎం ఆసుపత్రి, బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రులకు బస్సు సర్వీసులు నడపాలని కోరుతూ బీజేపీ నాయకులు మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మేడ్చల్ పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు వైద్య సేవల కోసం అధిక సంఖ్యలో ఆర్వీఎం, ఎయిమ్స్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన రోగులు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు పొందేందుకు ఈ ఆసుపత్రులకు వెళ్తున్నప్పటికీ, సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రులకు నేరుగా బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తే రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే ఈ అంశంపై డిపో మేనేజర్ స్పందించిన తీరు పట్ల బీజేపీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు ప్రజల సమస్యలను, ప్రజా క్షేత్రంలో పనిచేసే నాయకుల సూచనలను నిర్లక్ష్యం చేయడం సరైన విధానం కాదని అన్నారు. ఇలాంటి ధోరణి కొనసాగితే సంస్థ విశ్వసనీయత దెబ్బతినడంతో పాటు ప్రజల నమ్మకాన్ని కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్వీఎం మరియు ఎయిమ్స్ ఆసుపత్రులకు ప్రత్యేక బస్సు సర్వీసులు ప్రారంభించాలని వారు మరోసారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సీహెచ్ శ్రీనివాస్ గౌడ్, జాకట్ ప్రేమ్ దాస్, మహేష్, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శి విష్ణుమూర్తి గౌడ్, వంశీధర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా బీజేవైఎం కార్యదర్శి రాఘవ రెడ్డి, గొప్ప నాగరాజు, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కండ్లకోయలో వైభవంగా బొడ్రాయి 3వ వార్షికోత్సవ వేడుకలు

మేడ్చల్, జూన్ 11(తెలంగాణ పత్రిక):-

గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని కండ్లకోయ పట్టణంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన 3వ వార్షికోత్సవ వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పెద్దల ఆధ్వర్యంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచే బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేద పండితులు శాస్త్రోక్తంగా మంత్రోచ్చారణల మధ్య పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం బొడ్రాయిని పూలతో అందంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ పెద్దలు మాట్లాడుతూ బొడ్రాయి అమ్మవారి అనుగ్రహంతో గుండ్లపోచంపల్లి డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. అలాగే పట్టణానికి ఎలాంటి అపశకునాలు, విపత్తులు సంభవించకుండా ప్రజలంతా ఐకమత్యం తో, ప్రశాంతంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. యువకులు, వృద్ధులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలు భక్తి, శ్రద్ధ, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కండ్లకోయ మాజీ సర్పంచ్ కందాడి నరేందర్ రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సముద్రాల హంసరాణి కృష్ణగౌడ్, రాజేందర్, తలారి వెంకటేష్, ఎంబీ రాజు, పెంట య్య, శివ, శ్రీకాంత్, ప్రభాకర్, మహేందర్, బిక్షపతి, స్థానిక నాయకులు, వార్డు ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, పట్టణవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పసివాడికి ప్రాణం పోసిన ఆపద్భాందవులు

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 11:

తల్లడిల్లిన తల్లి మనస్సు,శ్వాస కోశ సంబంధిత సమస్యతో కోన ఊపిరిలో ఉన్న పసివాడికి క్షణాల్లో స్పందించి ప్రాణం వాయువు అందించి ప్రాణం పోసిన అంబులెన్స్ సేవకులకు గ్రామస్తుల ప్రశంసలు నిన్నటి వరకు ఎంజీఎం ఆసుపత్రిలోనే చికిత్స.. వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం శివాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం కోరం శంకర్ కొడుకు రాజేష్ 7 నెలల బాబుకు పుట్టినప్పటి నుండి వివిధ అనారోగ్య సమస్యలతో పట్టణ కేంద్రాల్లోని పలు పెద్దసుపత్రులకు తీసుకెళ్లి అప్పులు చేసి మరి వైద్యం చేయించగా నయం కాకపోవడంతో అప్పటికే అప్పుల్లో కూరుకుపోయిన పేద కుటుంబం చివరికి ఎంజీఎం ఆసుపత్రిలో కొన్ని నెలలపాటు వైద్యం చేయించగా వైద్యులు బుధవారం రోజున డిశ్చార్జి చెయ్యగా సంతోషంగా కొడుకు ఆరోగ్యం కుదుటపడింది ఇంటికి చేరుకోగా, గురువారం రోజున తండ్రి కూలీ పనికి వెళ్ళినా తల్లి ఇంట్లో పనులు చేసుకుంటున్న



క్రమంలో బాబుకి ఉన్నట్లుంది శ్వాస తీసుకోవడం కష్టంగా, గురుకపెట్టే పరిస్థిని గమనించిన తల్లి,స్థానికుల సహాయం తో 108 కి సమాచారం అందించగా విషయం తెలుసుకున్న 108 సిబ్బంది క్షణాల్లో చేరుకొని ప్రాణవాయువు అందని పసిబిడ్డ కొనఊపిరితో ఉండడాన్ని గమనించిన అంబులెన్స్ టెక్నీషియన్ శివలింగంప్రసాద్ ఎంతో చాక చక్యంగ వ్యవహరించి నోట్లో నుండి నురుగు కారుతున్నా బాబుకి సెక్షన్ చేసి ప్రాణ వాయువు అందించి ఊపిరి పోశారు,సాధారణ పరిస్థితికి తీసుకొచ్చారు.గుండె వేగంగా కొట్టుకోవడం చూసి ఈఆర్సిపి డాక్టర్ మనీష్ సూచన సలహాలతో ప్రథమ చికిత్స అందిస్తూ మెరుగైన వైద్య సేవలకు ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రి,ఎక్కడి నుండి వరంగల్ ఎంజీఎం కి ప్రాణ వాయువు అందిస్తూ తీసుకెళ్లి అడ్మిట్ చేశారు.క్షణాల్లో స్పందించి పసిబాబు ప్రాణం కాపాడిన అంబులెన్స్ సిబ్బందికి కుటుంబ సభ్యులతో పాటు,స్థానికుల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది పైలట్ సురేష్, ఈ ఏం టి శివలింగంప్రసాద్, బాబు తల్లి , దంద్రులు ఉన్నారు.

# మల్యాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

తెలంగాణ పత్రిక ప్రతినిధి జూన్ -11-2026

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు మల్యాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు., అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై




ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు.




# అత్యవసర సమయంలో 108 సేవలను వినియోగించుకోండి

-ఆశా వర్కర్లకు ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు
-ప్రథమ చికిత్సపై అవగాహన పెరిగితే ఎన్నో ప్రాణాలు కాపాడొచ్చు 108 ఈఎంటి పరమ ఆకాశ్



ఆళ్లపల్లి, తెలంగాణ పత్రిక ప్రతినిధి జూన్ 11:

ఆళ్లపల్లి మండల ప్రజలు అత్యవసర వైద్య సహాయం కోసం 24 గంటలూ అందుబాటులో ఉండే 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని 108 ఈఎంటి పరమ ఆకాశ్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశా వర్కర్లకు ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వెంటనే ప్రథమ చికిత్స అందించడం, సీపీఆర్ చేయడం, అత్యవసర వైద్య పరికరాల వినియోగంపై ఆశా వర్కర్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఆశా వర్కర్లు ప్రథమ చికిత్సపై పూర్తి అవగాహన కలిగి ఉంటే గ్రామాల్లో అత్యవసర పరిస్థితుల్లో అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. 108 జిల్లా సమన్వయకర్త సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. 108 అంబులెన్స్ సేవల ద్వారా ఇప్పటివరకు అనేక మంది క్షతగాత్రులు, గర్భిణీ స్త్రీలను ప్రాణాపాయ స్థితి నుంచి రక్షించినట్లు చెప్పారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే 108కు కాల్ చేయాలని, ఆళ్లపల్లి ఆసుపత్రి వద్ద 24 గంటలూ అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ అవగాహన సదస్సు ఆశా వర్కర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో 108 పైలట్ పరమ సునీల్ కుమార్, ఆశా వర్కర్లు కావేరి, కృష్ణకుమారి, లక్ష్మీకాంత, సుందరమ్మ, సత్యవతి, రాంబయ్, బాలమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలి ఏలే మల్లికార్జున్




జుక్కల్ ఆర్సి తెలంగాణ పత్రిక జూన్ 11

నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజా పండరి, భుజంగారి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహసీల్దార్ ను ఘనంగా సన్మానించిన జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్



జగిత్యాల జూన్ 11 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో గిరిదవర్ గా పనిచేస్తున్న చిట్యాల భూమయ్యకు డిప్యూటీ తహసీల్దార్ గా ప్రమోషన్ వచ్చింది. డిప్యూటీ తహసీల్దార్ గా ప్రమోషన్ పొందిన చిట్యాల భూమయ్యను జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్, గిరిదవర్ లు, నాయబ్ తహసీల్దార్ , కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# పెద్దాపూర్ చెరువులో మట్టి తరలింపు

-అధికారులు చర్యలు చేపట్టాలన్న గ్రామస్తులు

ఆత్మకూరు, జూన్ 11: (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలోని పెద్ద చెరువు నుంచి మట్టి, మొరం అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. చెరువులో నుంచి ట్రాక్టర్ల ద్వారా మట్టిని, మొరంను తీసుకెళ్లి ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం, చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండానే చెరువులో మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయంటే సంబంధిత శాఖలు వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని వారు కోరుతున్నారు. స్థానికుల అభిప్రాయం ప్రకారం, ప్రతి ఏడాది ఎండాకాలం ప్రారంభమైన తర్వాత చెరువులు, వాగులు, ఇతర జలవనరుల ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు పెరుగుతున్నాయని, దీనివల్ల ప్రభుత్వ ఆస్తులు దెబ్బతినే ప్రమాదం ఉందని అంటున్నారు. చెరువుల పరిరక్షణతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని వారు సూచిస్తున్నారు. గ్రామస్తుల ఫిర్యాదుల నేపథ్యంలో సంబంధిత శాఖలు సంయుక్తంగా పరిశీలన నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని, అక్రమాలు ఉంటే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. దీంతో పెద్దాపూర్ చెరువులో మట్టి తరలింపు వ్యవహారం ప్రస్తుతం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# పెద్దాపూర్ చెరువులో మట్టి తరలింపు

-అధికారులు చర్యలు చేపట్టాలన్న గ్రామస్తులు

ఆత్మకూరు, జూన్ 11: (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలోని పెద్ద చెరువు నుంచి మట్టి, మొరం అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికం గా చర్చనీయాంశంగా మారాయి. చెరువులో నుంచి ట్రాక్టర్ల ద్వారా మట్టిని, మొరంను తీసుకెళ్లి ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారని గ్రామ స్తు లు ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం, చెరువులో జరుగు తున్న మట్టి తవ్వకాలపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండానే చెరువులో మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయంటే సంబంధిత శాఖలు వెంటనే స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని వారు కోరుతున్నారు. స్థానికుల అభిప్రాయం ప్రకారం, ప్రతి ఏడాది ఎండాకాలం ప్రారంభమైన తర్వాత చెరువులు, వాగులు, ఇతర జలవనరుల ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు పెరుగుతున్నాయని, దీనివల్ల ప్రభుత్వ ఆస్తులు దెబ్బతినే ప్రమాదం ఉందని అంటున్నారు. చెరువుల పరిరక్షణతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని వారు సూచిస్తున్నారు. గ్రామస్తుల ఫిర్యాదుల నేపథ్యంలో సంబంధిత శాఖలు సంయుక్తంగా పరిశీలన నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని, అక్రమాలు ఉంటే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. దీంతో పెద్దాపూర్ చెరువులో మట్టి తరలింపు వ్యవహారం ప్రస్తుతం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



# పాఠశాలల్లో శానిటేషన్



ముధోల్:11జూన్(తెలంగాణ పత్రిక)


మండల కేంద్రమైన ముధోల్ లోని కస్తూర్బా గాంధీ, మైనారిటీ వెల్ఫేర్ పాఠశాల తోపాటు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్ పనులు కొనసాగుతున్నాయి. గురువారం పనులను ఎంపీవో శివకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఈనెల 15 నుండి పాఠశాలలు పున:ప్రారంభం కానునందున పాఠశాలల పరిసరాలలో పిచ్చి మొక్కలు,పేరుకుపోయిన చెత్త చెదారం, పారిశుద్ధ్య లోపించకుండా గ్రామపంచాయతీ కార్మికులచే ముమ్మరంగా పరిశుభ్ర పనులను చేస్తున్నామన్నారు. అవసరమైన పాఠశాలలో దోమల బెడద కోసం దోమల పిచికారి, బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృశ్య అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈయన వెంట ఈవో ఆన్వర్ ఆలీ ఉన్నారు

# డ్రైనేజీ సమస్యలపై సలీం ఫిర్యాదు

-స్పందించని అధికారులపై ఆగ్రహం

మేడ్చల్, జూన్ 10(తెలంగాణ పత్రిక):-

మేడ్చల్ పట్టణంలోని వెంకట్రామయ్య కాలనీ ఫేస్ నెంబర్ 2 లో ఈ సమస్య ఉన్నట్టు సలీం అనే వ్యక్తి పేర్కొన్నారు నెలకొన్న డ్రైనేజీ సమస్య స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ సమస్యపై స్థానిక నివాసి సలీం పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సలీం తెలిపిన వివరాల ప్రకారం, తన ఇంటికి ఎదురుగా నివసిస్తున్న ఓ వ్యక్తి డ్రైనేజీ లైన్‌ను తెరవడంతో మురుగు నీరు నిరంతరం రోడ్డుపైకి వచ్చి ప్రవహిస్తోంది. దీంతో కాలనీలో తీవ్ర దుర్వాసన వ్యాపించడంతో పాటు ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఈ సమస్య కారణంగా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. డ్రైనేజీ నీరు రోడ్డుపై నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే పరిస్థితులు నెలకొన్నాయని సలీం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై మూడు రోజుల క్రితమే మేడ్చల్ డిప్యూటీ కమిషనరుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించిన సలీం, వెంటనే సమస్యను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అలాగే ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోలేదో అధికారులు ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలనీలో అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో స్థానికులు కూడా




ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా సంబంధిత మున్సిపల్ మరియు పారిశుద్ధ్య శాఖ అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

-రైతుల ఖాతాల్లో రూ.1,018 కోట్లు జమ

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 11 ( తెలంగాణ పత్రిక )



ఈ రబీ సీజన్ లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా,రికార్డు స్థాయిలో ధాన్యం మొక్కజొన్న కొనుగోళ్లను పూర్తి చేసిందని ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందనడానికి ఈ కొనుగోళ్లే నిదర్శనమన్నారు.ఈ రబీ సీజన్ లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 334 కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో 429921. మెట్రిక్ టన్ల వరి ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని,ఇందుకు గాను రైతులకు దాదాపు 1,018 కోట్ల 62 లక్షల రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఎలాంటి ఆలస్యం లేకుండా చెల్లించామని స్పష్టం చేశారు.గత ఏడాదితో పోలిస్తే ఈసారి పెద్దపల్లి జిల్లాలో సుమారు 29వేల మెట్రిక్ టన్ల ధాన్యం అదనంగా సేకరించినట్లు వివరించిన ఆయన, పెద్దపల్లి నియోజకవర్గం లో మొక్కజొన్నలు 5800 రైతుల దగ్గర నుండి 26443 మెట్రిక్ టన్ల మొక్కజొన్న ను మార్కెట్ యార్డుల ద్వారా సుమారు కూడా కొనుగోలు చేశామని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసినా,రంగు మారినా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని, రైతుల వద్ద చివరి గింజ వరకు కొనుగోలు చేసిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ ఉంచేందుకు పెద్దపల్లి నియోజక వర్గంలో 1.70 లక్షల మెట్రిక్ టన్ల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు.ఇందులో భాగంగా ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 20వేల మెట్రిక్ టన్ల సామర్థ్యంతో గోదాము పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, సింగిల్ విండో ఆధ్వర్యంలో మరో 14వేల మెట్రిక్ టన్ల గోదాముకు భూమి కేటాయించామని చెప్పారు. రాబోయే రోజుల్లో ఓదెల మండలంలో 20వేల మెట్రిక్ టన్లు, శ్రీరాంపూర్‌లో 2వేల మెట్రిక్ టన్లు, పెద్దపల్లి మండలంలో 2వేల మెట్రిక్ టన్ల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఎటువంటి ప్రకృతి విపత్తులు వచ్చినా రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని భద్రపరుచుకోవడానికి ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇదే సమయంలో విపక్షాల తీరుపై ప్రభుత్వ విప్ తీవ్రస్థాయిలో ధ్వజమె త్తారు.బీఆర్ఎస్,బీజేపీలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తూ రైతులను రెచ్చగొడుతున్నాయని మండిపడ్డారు. పెద్దపల్లి నియోజకవర్గానికి కాళేశ్వరం ప్రాజెక్టు నీటి వల్ల పంటలు పండలేదని,గతంలో జవహర్ లాల్ నెహ్రూ,ఇందిరా గాంధీ ల కాలంలో ప్రారంభమైన ఎస్ఆర్ఎస్పీ కెనాల్ నీటి ద్వారానే ఇక్కడి రైతులకు సాగునీరు అందిందని స్పష్టం చేస్తూ,కాళేశ్వరం ద్వారా ఏ ఊరికి నీళ్లొచ్చాయో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ,అన్నారం బ్యారేజీల నిర్మాణంలో తీవ్ర లోపాలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, అందుకే బ్యారేజీలు కుంగిపోయాయని ఆరోపించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ఆధారంగా శాస్త్రీయంగా మేడిగడ్డ బ్యారేజ్ రిపేర్ పనులను చేపడుతోందని వివరించారు.ప్రాజెక్టులపై అవగాహనతో మాట్లాడాలని,సలహాలు ఇచ్చేందుకు మాజీ సీఎం కేసీఆర్ ని అసెంబ్లీకి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానించినా ప్రతిపక్షాలు ముందుకు రావడం లేదని విమర్శించారు.జిల్లాలో ధాన్యం,మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను ఇంత పకడ్బందీగా విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ కు,ఐకేపీ మహిళా సంఘాల ప్రతినిధులకు మరియు వివిధ శాఖల అధికారులకు ప్రభుత్వ విప్ విజయరమణారావు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి,మాజీ జెడ్పిటిసి సారయ్య గౌడ్,సమా రాజేశ్వర్ రెడ్డి, రాండి తిరుపతి రెడ్డి, కొమ్మ పోచాలు, శ్రీగిరి శ్రీనివాస్, అరె సంతోష్,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, నియోజక వర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో అంబేద్కర్ నగర్

-చినుకు పడితే చిత్తడే.. సమస్యలు పరిష్కరించాలి

-మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షుడు వేల్పుల భాస్కర్ డిమాండ్

కొత్తగూడెం, జూన్ 11 (తెలంగాణ పత్రిక):

కొత్తగూడెం నగరపాలక సంస్థ సుజాతనగర్ పరిధిలోని 21వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షుడు వేల్పుల భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ నగర్‌లో గత అనేక సంవత్సరాలుగా డ్రైనేజీ, వర్షపు నీటి పారుదల సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి కాలనీలో నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారని అన్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, వర్షపు నీరు వెళ్లే మార్గాలు మూసుకుపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే నీరంతా అంబేద్కర్ నగర్ వైపు చేరుతోందని ఆరోపించారు. దీంతో వర్షం పడిన ప్రతిసారి కాలనీ వాగును తలపించేలా మారి, ఇళ్లలోకి నీరు చేరే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీటితో పాటు మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమల వ్యాప్తి పెరిగి ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. గతంలో పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు సమస్యలను వివరించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని వేల్పుల భాస్కర్ పేర్కొన్నారు. కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆశించారని, కానీ అంబేద్కర్ నగర్ పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించడం, వర్షపు నీటి పారుదల కోసం శాశ్వత ఏర్పాట్లు చేయడం, మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక మండల సహాయ కార్యదర్శి కేసుపాక వెంకటేశ్వర్లు, వేల్పుల రాజు, దంసలపూడి పవన్, జగదీష్, సాత్విక్, సుందం, కేసుపాక సీతారాములు, కౌలూరి జగన్, ఎస్.కె హమీద్, ఎస్.కె ఫరూక్, అనిత తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ

**-అందుబాటులో ఉండాలి.. వైద్యం అందించాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 11, తెలంగాణ పత్రిక





వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల సుందరయ్య నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏ ఎన్ సీ నమోదు, ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, మందులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. సబ్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# వాడవాడల బడిబాట కార్యక్రమం

చండూర్ తెలంగాణ పత్రిక జూన్ 11



చండూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఆచార్య జై శంకర్ బడిబాట కార్యక్రమంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం చండూర్ హైస్కూల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా మారుతున్న విషయాన్ని ప్రధానంగా ప్రచారం చేస్తూ, వాడవాడలో ఇంటింటికి తిరుగుతున్నారు. చండూరు హై స్కూల్ సిబ్బందిలో స్థానిక ఉపాధ్యాయులే ఎక్కువగా ఉండటం, గత రెండు సంవత్సరాలుగా పాఠశాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ఈ పాఠశాలలో ఉండడం పాఠశాల అభివృద్ధికి ఉపయోగపడుతుందని చండూరు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మరిపోయిన చందు, పందుల యాదగిరి, బావండ్ల వీరేశం, రాపోలు యాదగిరి,గంట వెంకటేశం, కుడికిల్ల శ్రీను, కల్లెం వెంకటరెడ్డి, కరుణాకర్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇండియన్ గ్యాస్ కస్టమర్లకు ఈ కేవైసీ తప్పనిసరి

**- ప్రోప్రైటర్ మాట్ల రాజీవ్ కుమార్**

కమలాపూర్ తెలంగాణా పత్రికా ప్రతినిధి (జూన్ 11)



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ గ్రామంలో ఇండియన్ గ్యాస్ కస్టమర్లకు గ్రామపంచాయతీలో ఈ కేవైసీ గురించి అవగాహన సందస్సు ఏర్పాటు చేసిన రాజవీర్ ఇండియన్ గ్యాస్ ప్రోప్రేటర్ మాట్ల రాజీవ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కేవైసీ అనేది ప్రతి ఒక్కరు తప్పకుండా చేయించుకోవాల్సిన ప్రక్రియ అని ఆయన చెప్పారు. ఈ కేవైసీ అనేది గ్యాస్ కు సంబంధించి సరియైన కస్యూమర్ ఉన్నాడా, లేక మరణించాడా అని తెలుసుకొనుటకు నిర్వహించే ప్రక్రియ అని ఆయన సూచించారు. సిలిండర్లు కూడా పక్కదారి పట్టకుండా సరైన కస్టమర్ కి చేరుతుందా లేదా తెలుస్తుంది అని చెప్పారు. కావున ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోగలరని గ్యాస్ వినియోగదారులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సర్పంచ్ మండేద్దుల రమ, నాగరాజు, ఉప సర్పంచ్ మేడిపల్లి సిద్ధార్థ్, వార్డు సభ్యులు పుల్ల అద్భుతరావు, సముద్రాల సదయ్య, నాయినేని శ్రీనివాసరావు, వెంగళ రవీందర్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడుగా కటుకూరి సాంబాశివ రావు**
**-ప్రధాన కార్యదర్శిగా ఇప్పలపల్లి రమేష్**

మంగపేట, జూన్ 11( తెలంగాణ పత్రిక):




మంగపేట మండల ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ ఎన్నిక గురువారం మండల కేంద్రంలోజరిగింది. ఈ కమిటీకి అధ్యక్షుని గా కటుకూరి సాంబశివ రావు (నవ తెలంగాణ ), ప్రధాన కార్యదర్శి గా ఇప్పలపల్లి రమేష్ (వెలుగు ), ఉపాధ్యక్షులు గా జానపట్ల జయరాజు (తెలంగాణ క్రాంతి ), కోశాధికారి గా ఉగ్గుమల్ల గణేష్ (కానుక ), ప్రచార కార్యదర్శి గా తాళ్లూరి మధుకర్ (ప్రజాపక్షం )గౌరవ సలహా దారులు గా ధర్మపురి శ్రీనివాస్ (సాక్షి ), పోలసాని శ్రీనివాస్ రెడ్డి (విశాల తెలంగాణ ), ఈసంపల్లి సురేందర్ (డిడి 9వార్త ), మైపా శంకర్ (పీపుల్స్ ఎంకౌంటర్ ), పరికి శ్రీనివాస్ (ఆర్గాన్ న్యూస్ )లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికైన వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యల సాధన కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు స్నేహ కుమార్, గడ్డం ప్రశాంత్, అజరుద్దీన్, యాసం హరీష్, కోడెం నరేష్, బోడ ప్రవీణ్, చిట్యాల రాజశేఖర్,అచ్చ మహేష్, నూతి వెంకటేశ్వర్లు, సామల సాంబాశివ రావు, గుగ్గిళ సురేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# "రైలు నుంచి కాలు జారి పడి శరీరం రెండు ముక్కలు.. యువకుడి దుర్మరణం"

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 10 (తెలంగాణ పత్రిక):







వెల్దుర్తి మాసాయిపేట్ మండల పరిధిలోని స్టేషన్ మాసాయిపేట రైల్వే స్టేషన్ వద్ద గురువారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన దుందిగల్ నిరంజన్ దాస్ (28) రైలు నుంచి ప్రమాదవశాత్తు కాలు జారి పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. స్థానికుల వివరాల ప్రకారం, నీరంజన్ దాస్ ప్రయాణిస్తున్న సమయంలో రైలు నుంచి జారి పట్టాలపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతని శరీరం రెండు ముక్కలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. మృతుడు కుటుంబ పోషకుడిగా ఉండగా, అతనికి భార్యతో పాటు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన విషయం తెలుసుకున్న స్టేషన్ మాస్టర్ వెంటనే కామారెడ్డి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన కామారెడ్డి రైల్వే పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. యువకుడి మృతితో ఇస్లాంపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు స్థానికులను కలచివేశాయి.

# భద్రాచలంలోని లాడ్జీలు, బస్టాండ్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక 11





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున 12.30 గంటల నుండి 5.00 గంటల వరకు భద్రాచలంలోని లాడ్జీలు, బస్టాండ్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అనుమానిత వ్యక్తులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల ధ్యేయంగా సోదాలు చేపట్టామని డిఎస్పి అరుణ్ కుమార్ తెలిపారు. భద్రాచలం పట్టణంలోని మొత్తం 62 లాడ్జిలతో పాటు స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ఈ తనిఖీలు కొనసాగాయి. ఫింగర్ ప్రింట్ డివైస్లులు, డాగ్ స్క్వాడ్ బృందాలతో లాడ్జిలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సోదాల సమయంలో లాడ్జిల్లా యజమానులు, మేనేజర్లు, సిబ్బంది యొక్క పూర్తి వివరాలు సేకరించి, లాడ్జిలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. సీసీ టీవీ ఫుటేజ్ కనీసం 2 నెలల పాటు బ్యాకప్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, లాడ్జి వెలుపల రహదారిపై వచ్చి పోయే వాహనాల కదలికలను స్పష్టంగా రికార్డు అయ్యేలా కెమెరాలను రోడ్డు వైపు అమర్చాలని ఆదేశించారు. పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించినట్లయితే పోలీస్ వారికి తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్ నాగరాజు, సబ్ ఇన్స్పెక్టర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక,) జూన్ 11

చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మద్దర్ల ఎల్లం మృతి చెందాగా గంగపుత్ర సంఘం రూ.16,223 వేల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేశారు. నిరుపేద కుటుంబాలకు అండగా గంగపుత్ర సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మైనారిటీ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**-టీకేఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి**

ఆత్మకూరు: జూన్ 11, (తెలంగాణ పత్రిక):



ఉమ్మడి వరంగల్ జిల్లాలో మైనారిటీ విద్యార్థుల ఉన్నత వి ద్యాభ్యాసానికి ప్రభు త్వం ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే మైనారిటీ డిగ్రీ కళా శాలను ఏర్పాటు చేయాలని తురక కాశ సంక్షేమ సంఘం (టీకేఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన వందలాది మంది మైనారిటీ విద్యార్థులు ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేస్తున్నప్పటికీ, జిల్లాలో ప్రత్యేక మైనారిటీ డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఉన్నత విద్యను కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉన్నత చదువుల కోసం ఇతర జిల్లాలు, నగరాలకు వెళ్లాల్సి రావడం వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో మైనారిటీ విద్యార్థులకు అందుబాటులో ఉండే ప్రత్యేక డిగ్రీ కళాశాల లేకపోవడంతో చాలామంది ప్రైవేట్ కళాశాలలను ఆశ్రయించాల్సి వస్తోందని, అయితే అధిక ఫీజులు, హాస్టల్, రవాణా మరియు ఇతర ఖర్చులను భరించలేక అనేక మంది విద్యార్థులు చదువులను మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన మైనారిటీ బాలబాలికలు ఉన్నత విద్యకు దూరమవడం ఆందోళనకరమన్నారు. విద్య అనేది ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, సమాజంలోని అన్ని వర్గాలకు సమాన విద్యా అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని సయ్యద్ వలి పేర్కొన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారి అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందన్నారు. మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధి పట్ల ప్రభుత్వం మరింత చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. రాబోయే 2026--27 విద్యా సంవత్సరంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వ మైనారిటీ డిగ్రీ కళాశాల ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక చొరవ తీసుకుని కళాశాల ఏర్పాటుకు అవసరమైన నిధులు, పరిపాలనా అనుమతులు మంజూరు చేయించేలా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మైనారిటీ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే జిల్లాలోని వందలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు మెరుగుపడటమే కాకుండా, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని సయ్యద్ వలి పేర్కొన్నారు. విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని, అందువల్ల మైనారిటీ విద్యార్థుల విద్యా అవసరాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# నాణ్యతతో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన
-వరి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత ఉండాలి
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**తెలంగాణ పత్రిక జూన్ 11 కల్వకుర్తి :**

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు చెల్లింపులు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకం ప్రక్రియ, ధాన్యం నాణ్యత పరీక్షలు పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రయోజనం ప్రతి అర్హ రైతుకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం లభించేలా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం కల్వకుర్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన సామగ్రి, సాంకేతిక సహకారం లబ్ధిదారులకు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరలోనే తమ సొంత గృహాల్లో నివసించే అవకాశం కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వారికి భద్రమైన నివాసం అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ,........ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని, అందుకోసం అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పనుల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపి, వారి అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం,,కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల , మున్సిపల్ కమిషనర్ అహ్మద్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెటింగ్, ఐకెపి, గృహ నిర్మాణ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మా శక్తి' బ్రాండ్‌తో ములుగు మహిళా ఉత్పత్తులకు కొత్త గుర్తింపు

-మహిళా సంఘాల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ లక్ష్యం.
-మంత్రి సీతక్క.





**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 11:**

ములుగు జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను ఇకపై "మా శక్తి" బ్రాండ్ పేరుతో మార్కెట్లోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి మహిళా ఉత్పత్తుల "మా శక్తి" బ్రాండ్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాలు తయారు చేస్తున్న పసుపు, కారం, ఇప్పపువ్వు ఉత్పత్తులు, హస్తకళలు, పెయింటింగ్స్, బొమ్మలు, టైలరింగ్ ఉత్పత్తులు తదితర వస్తువులకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా "మా శక్తి" బ్రాండ్‌ను రూపొందించినట్లు తెలిపారు. బ్రాండింగ్, ప్యాకింగ్, లేబులింగ్ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరగడంతో పాటు మార్కెట్లో విశ్వసనీయత, గౌరవం లభిస్తాయని పేర్కొన్నారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులను జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్లే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి డిజిటల్ వేదికల ద్వారా విక్రయాలకు అవకాశం కల్పించి మహిళల ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ల్లాలో మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు ఒకే బ్రాండ్, ఒకే గుర్తింపు కల్పించడం ద్వారా ములుగు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెట్లో ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడుతుందని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి ఆధునిక నైపుణ్య శిక్షణలు అందించనున్నట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు అవసరమైన యూనిఫాంల తయారీలో మహిళా సంఘాలకు అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. అలాగే మదర్ ఫౌండేషన్ వంటి సంస్థల సహకారంతో ప్రత్యేక శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలను స్వయం ఉపాధి రంగంలో మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణతో పాటు మహిళలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఆకులతో తయారుచేసే ప్లేట్లు, గ్లాసుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ మహిళా సంఘాల ద్వారా పర్యావరణహిత ఉత్పత్తుల తయారీకి ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. మేడారం, లక్నవరం, బొగత జలపాతం, రామప్ప వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ఉత్పత్తులను పర్యాటక రంగంతో అనుసంధానం చేయడం ద్వారా అధిక ఆదాయం సమకూరే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారవుతున్న అన్ని ఉత్పత్తులకు ఒకే బ్రాండింగ్, ఒకే లేబులింగ్ విధానం తీసుకురానున్నట్లు తెలిపారు. "మా శక్తి" బ్రాండ్ ద్వారా ఉత్పత్తులను రాష్ట్ర, దేశీయ మార్కెట్లతో పాటు అంతర్జాతీయ మార్కెట్లలోనూ విక్రయించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. డిజిటల్ మార్కెటింగ్, ప్యాకింగ్, బ్రాండింగ్, మూలధన సదుపాయాలు, మార్కెట్ అనుసంధానం కల్పించడం ద్వారా మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. మహిళల ఉత్పత్తులను లాభదాయక వ్యాపారాలుగా తీర్చిదిద్ది ములుగు జిల్లాను మహిళా పారిశ్రామిక అభివృద్ధికి ఆదర్శ జిల్లాగా నిలబెడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చంద్రశేఖర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్,మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, అదనపు డీఆర్డీఓ గొట్టె శ్రీనివాస్, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు సాధించాలి



-పంటల మార్పిడి, సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి.
-మంత్రి సీతక్క.

**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 11:**

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు సాధించాలని, పంటల మార్పిడి సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం గోవిందరావుపేట మండలం సోమలగడ్డ క్రాస్ వద్ద పీఎస్ఆర్ గార్డెన్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన జిల్లా స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పంటల మార్పిడి విధానం, నూతన వంగడాల వినియోగం, ఎరువుల వినియోగాన్ని తగ్గించే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే శాస్త్రీయ సాగు విధానాలు, వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు సంప్రదాయ సాగుతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, పంటల మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధించాలని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సాంకేతిక సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ సాగులో అధిక రసాయనాలు ఉపయోగిస్తే అనేక అనర్థాలకు దారి తీస్తుంది సేంద్రియ వ్యవసాయాలతో ఆరోగ్యకర జీవనం సాధ్యపడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, రైతు రుణమాఫీ ద్వారా రూ.21 వేల కోట్లను విడుదల చేసి దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు.రైతు భరోసాతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని, రైతుల పంటను కొనుగోలు చేయడంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ములుగు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరిస్తుండటం సంతోషకరమని పేర్కొన్నారు. జిల్లాలో తొలి దశలో ప్రారంభమైన ఆయిల్ పామ్ సాగు ప్రస్తుతం వేలాది ఎకరాలకు విస్తరించిందని, తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం అందించే పంటగా రైతులు దీనిని స్వీకరించాలని సూచించారు. పోడు, బీడు భూముల్లో కూడా ఆయిల్ పామ్‌తో పాటు ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలను సాగు చేసి ఆదాయం పెంచుకోవాలని కోరారు. వ్యవసాయ భూములు ఉన్నప్పటికీ పట్టాలు లేని రైతులకు కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోలు వంటి అంశాల్లో ఎలాంటి వివక్ష లేకుండా రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం ద్వారా ఖర్చులు తగ్గించడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలను సాగు చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంలో మెగా రైతు మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలు, నూతన సాగు పద్ధతులను రైతులకు చేరువ చేయడం ద్వారా వ్యవసాయాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. వ్యవసాయ ఉత్తమ రైతులను రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క,ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సన్మానించి అభినందించారు. రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం పీఎస్ఆర్ గార్డెన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యవసాయానికి సంబంధించిన వివిధ స్టాల్స్‌ను మంత్రి సీతక్క, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి సందర్శించారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, అనుబంధ రంగాలకు సంబంధించిన ప్రదర్శనలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన వరి నాటు యంత్రాన్ని మంత్రి సీతక్క స్వయంగా నడిపి దాని పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, జిల్లా అధికారులు, ములుగు, ఏటూరు నాగారం ఆత్మ కమిటీ చైమెన్లు రవీందర్ రెడ్డి,కర్ల అరుణ, చల్వాయి, గోవిందరావు పేట గ్రామాల సర్పంచ్‌లు, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి సీతక్క

-మంత్రి సీతక్క.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 11:





గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలంలోని లక్నవరం గ్రామంలో మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని ఆరు మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు సుమాంజలి, కిరణాంజలి, ప్రేమాంజలి, కమలాంజలి, పుష్పాంజలి, గీతాంజలి గ్రామ సంఘాలకు సంబంధించిన సమాఖ్య భవనాలు నిర్మించనున్నారు. ఈ భవనాలు పూర్తయిన అనంతరం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, పొదుపు-రుణాల నిర్వహణ, జీవనోపాధి కార్యకలాపాల అమలుకు శాశ్వత కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను మరింతగా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,గోవిందరావుపేట గ్రామ సర్పంచ్,మహిళా సంఘాల సభ్యులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృగశిర కార్తి నుంచి రైతుల బిజీ బిజీ

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జూన్ 11 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి



చిన్నశంకరంపేట: వానాకాలం పంట కోతల అనంతరం వేసవి ఎండలో భూమిని లోతుగా దున్నడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా, చీడపీడల నివారణ, నీటి నిలువ పెట్టుదల తగ్గదల దిగుబడి పెడగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీణ్ తెలిపారు. నేల గుల్లబారి వేర్ల పెరుగుదలకు దిగుబడి పెరుగుదలకు అనుకూల పరిస్థితులు. కలుపు మొక్కలు, పురుగుల గుడ్ల ద్వారా సహజ నియంత్రణ నేలలో సేంద్రియ కల్పన మిత్ర సూక్ష్మజీవుల పెరుగుదల ఉంటుంది. వర్షం నీటి నిల్వ సామర్థ్యం పెరుగుదల, సాగు ఖర్చులు తగ్గడం అవకాశం పంట దిగుబడిలో పెరుగుదల సాధ్యమవుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. వ్యవసాయ శాస్త్రజ్ఞులు తెలిపిన వివరాల ప్రకారం వేసవి దిక్కులతో నేల గట్టి పట్టిన పొరలు నేల పగిలి గాలి ప్రసరణ పెరుగుతుంది. భూమిలోని పోషకాలు సమానంగా కలవడంతో మొక్కల వేర్లు లోతుగా పెరిగి పోషకాలను సమగ్రంగా గ్రహిస్తాయి. వేసవి ఎండ తీవ్రతంగా కావడం నేలలో దాగి ఉండే పురుగుల గుడ్లు లార్వాలు కోష్ఠ దశలు ఎండకు బయటకు వచ్చి నశిస్తాయి. దీంతో పురుగుల మందు నివారణ గణనీయంగా తగ్గుతుందని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. ఏటవాలుగా దున్నాలి రైతులు పంట కోత పూర్తయిన వెంటనే భూమిలో సల్ప తేమ ఉన్నప్పుడు దుక్కులు దున్నాలని, భూమిని లోతుగా దున్నాలని వ్యవసాయ అధికారి తెలిపారు. అవసరమైతే భూమిని ఏటవాలుగా దుండడం ద్వారా వర్షం నీరు ఎక్కువగా లోతుల్లోకి నిలుస్తాయని తెలిపారు. సేంద్రీయ కల్పనం పెరుగుతుంది. వేసవి దిక్కులను కేవలం ఒక వ్యవసాయ పనికి కాకుండా భూమి ఆరోగ్యం కాపాడే దీర్ఘకాలిక పెట్టుబడిగా భావించాలని పేర్కొన్నారు. ఈ పద్ధతిని పాటించడం ద్వారా భూసారం పెరగడంతో పాటు సాగు ఖర్చు తగ్గి లాభసాటి వ్యవసాయం వస్తుందని తెలిపారు. రైతుకు మేలు ఎండు తెగుళ్లు వేరు కుళ్ళు వంటి వ్యాధులకు కారణమయ్యే శిలింద్ర బీజాలు అధిక ఉష్ణోగ్రతల వల్ల నశించి పంట పొలాలలో వ్యాధుల తీవ్రత తగ్గుతుంది. వేసవి దిక్కుల వల్ల భూమిలో గాలి ప్రసరణ తేమ నిలువ సేంద్రియ పదార్థాల కలయికతో వానపాములకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. కలుపు నివారణ పురుగుల మందుల వాడకం తగ్గుతుందని వ్యవసాయదారులు తెలిపారు. రైతులకు నేల ఆరోగ్యమే ఆదాయంగా భావించవచ్చు. మృగశిర కార్తే మొదలు రైతులకు నేటి నుంచి మృగశిర కార్తే తో పొలాలలో రైతులు బిజీబిజీగా ఉండిపోతారు. ఎరువులను పంట పొలాల్లోకి తీసుకెళ్లడం, పొలాలను దున్నడం విత్తనాలు ఎరువులను తీసుకొచ్చుకోవడం వంటి పనిలో నిమగ్నమై ఉంటారు.

# గ్రామాలలో అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,జూన్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2026-27 రూపకల్పన, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పూరి గుడిసెల ప్రతిపాదనలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇళ్ల నిర్మాణ అంచనాలు, వనమహోత్సవం కార్యక్రమాల ఏర్పాట్లు, ఎన్ఎఫ్బీఎస్, చేయూత పథకాల అమలు, వర్షాకాల సన్నద్ధత, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలు, లైవ్ ఫేషియల్ రికగ్నిషన్ తదితర అంశాలపై కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం లేకుండా లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని, పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జి పి డి పి ప్రణాళిక తయారీపై సమీక్ష జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2026-27 తయారీపై విస్తృతంగా చర్చించారు. గ్రామాల అవసరాలు, స్థానిక వనరులు, ప్రజల ప్రాధాన్యతలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం, పచ్చదనం, ఉపాధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధి లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకుని, అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. అధికారులు గ్రామ స్థాయిలో సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువులోగా జి పి డి పి ప్రణాళికల తయారీని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిపూరి గుడిసెల ప్రతిపాదనలు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన నిరుపేద కుటుంబాలకు గృహాలు మంజూరు చేయడంలో భాగంగా గ్రామాల్లో ఉన్న పూరి గుడిసెలను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ సభల ద్వారా పూరి గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి,




అర్హత ప్రమాణాల మేరకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న గృహ సదుపాయం చేరేలా చర్యలు చేపట్టాలని, అర్హులైన ఏ ఒక్కరూ మిగిలిపోకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అవసరమైన అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో జాప్యం లేకుండా ప్రతి లబ్ధిదారునికి సకాలంలో సాంకేతిక అనుమతులు, అంచనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో క్షేత్ర పరిశీలనలు నిర్వహించి, నిర్మాణ అవసరాలకు అనుగుణంగా అంచనాలను రూపొందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. వనమహోత్సవం అంచనాలు జిల్లాలో నిర్వహించనున్న వనమహోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అవసరమైన అంచనాలను ముందస్తుగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మొక్కల నాటడం, సంరక్షణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని సూచించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హులకు ప్రయోజనాలు అందించాలని సూచించారు. చేయూత చేయూత పథకం అమలులో ఎలాంటి జాప్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాల సన్నద్ధత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థల నిర్వహణపై దృష్టి సారించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను గ్రామ పంచాయతీల్లో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఇంటింటి నుంచి చెత్తను ట్రాక్టర్ల ద్వారా ప్రతిరోజూ సేకరించి డంపింగ్ యార్డులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. డంపింగ్ యార్డుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, తడి ,పొడి వ్యర్థాలను వేర్వేరుగా నిర్వహించే విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు ప్రజల్లో వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలని, స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. లైవ్ ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి ప్రభుత్వ సేవల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు వ్యవస్థ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండి నిర్దేశిత మార్గదర్శకాల మేరకు అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఇంచార్జి గిరి, పిడి హోసింగ్ విజయపాల్ రెడ్డి, డీపీఓ మురళి, డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, జడ్పీ సీఈఓ చందర్, సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు , ఎంపీవో లు, ఏపీఓలు, పంచాయితీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలసదనంలోని చిన్నారి ని కేరళ రాష్ట్రానికి చెందిన దంపతులకు అప్పగింత



కామారెడ్డి ,జూన్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని బాలసదనం నుండి ఒక చిన్నారిని అంతర్‌రాష్ట్ర దత్తత ప్రక్రియ ద్వారా కేరళ రాష్ట్రానికి చెందిన దంపతులకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోదత్తతగా అప్పగించారు. ఈకార్యక్రమంలో బాలసదనంలో సంరక్షణ పొందుతున్న చిన్నారి శాంతను కేరళ రాష్ట్రానికి చెందిన దంపతులు సుర్జన్ మరియు వీణీర్వా దత్తత తీసుకున్నారు. దత్తత అనంతరం చిన్నారికి అద్వికా పి.ఎస్. అనే కొత్త పేరు పెట్టారు. చిన్నారి సంక్షేమం, భవిష్యత్ అభివృద్ధి మరియు కుటుంబ వాతావరణంలో పెరిగే అవకాశాన్ని కల్పించే ఉద్దేశంతో చట్టబద్ధమైన అన్ని నిబంధనలను అనుసరించి దత్తత ప్రక్రియ పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

# దోమకొండలో ఊరడమ్మకు బోనాలు సమర్పించిన గడికోట వారసులు



కామారెడ్డి ,జూన్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ కోట సంస్థాన వారసులు కామినేని అశోక్ శోభన అనిల్ దంపతులు గురువారం దోమకొండ మండల కేంద్రంలోని ఊరడమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గత నాలుగు నెలల క్రితం గ్రామంలో ఉడమ ఉత్సవాల కోసం గ్రామస్తులకు సహకరించిన గడికోట వారసులు ప్రత్యేక బోనాలను అమ్మవారికి సమర్పించాలని ఉద్దేశంతో ఆనంద్ భవన్ నుండి తప్పు వాయిద్యాలతో అలంకరించిన బోనాలను భక్తిశ్రద్ధలతో కూరులమ్మకు సమర్పించారు. ఈ కార్యక్రమాలలో గడికోట వారసులు దంపతులు తో పాటు పలువురు విదేశీయులు రావడంతో గ్రామంలో సందడి నెలకొంది. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని అనిల్ అన్నారు. దోమకొండ ట్రస్ట్ ద్వారా చేపడుతున్న పనులను విదేశీ పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ ఐరన్ నరసయ్య ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి తీగల తిరుణాలగౌడ్ తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించిన

-రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్



తెలంగాణ పత్రిక జూన్ 11 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :

ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొమరం భీమ్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ సిగ్నల్స్ కీలక పాత్ర పోషిస్తాయని, పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్,స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్,ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే,అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) బి. సురేందర్రావు, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష, శ్రీకాంత్ రెడ్డి, మల్లెపూల నరసయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సై ఆర్ హెల్ప్ డెస్క్ 1950

-ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి , జూన్11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్-2026 కార్యక్రమంలో భాగంగా కామారెడ్డిజిల్లా కలెక్టరేట్‌లోని 25 రూమ్ నెంబర్ లో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్-2026 హెల్ప్ డెస్క్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అదనపు కలెక్టర్ విక్టర్ తో కలసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు సులభంగా అందించేందుకు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా మార్పు తదితర అంశాలకు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం ప్రజలు హెల్ప్ డెస్క్‌ను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే, ఎస్ ఐ ఆర్-2026 ప్రక్రియకు సంబంధించిన సమాచారం కోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1950ను సంప్రదించవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎన్నికల సేవలను మరింత చేరువ చేయడం, ఓటరు జాబితాను ఖచ్చితంగా రూపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతం అయ్యేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి , ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ ఈవో పోస్టులకు బిఈడీ,ఎంఈడీ చేసిన వారికే అవకాశం కల్పించాలి

-టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు

కామారెడ్డి ,జూన్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల క్రితం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టిజిపిఎస్సి ద్వారా విడుదల చేసిన డిప్యూటీ ఈవో పోస్టుల భర్తీలో విద్యార్హతను పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారికి కల్పించడం సరియైన నిర్ణయం కాదని,ఈ పోస్టు పాఠశాల విద్యకు సంబంధించినది కావున బిఈడీ, ఏంఈడీ చేసిన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ప్రభుత్వానికి సూచించారు. ఈ దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది అభ్యర్థులు ఉన్నత విద్యను పూర్తి చేసుకున్నప్పటికీ వారికి అవకాశం కల్పించకుండా కనీస అర్హతగా పీజీని నిర్ణయించడం సరికాదని అన్నారు.20 సంవత్సరాల క్రితం ఉన్న నియామక విధి విధానాలనే ప్రస్తుతం యధాతధంగా అమలుపరిచే ప్రయత్నం చేయడం భవిష్యత్ విద్యావ్యవస్థను ఇబ్బందులకు గురి చేస్తుందని అభిప్రాయపడడం జరిగింది. వెంటనే ప్రభుత్వం నోటిఫికేషన్ లో మార్పులు చేపట్టాలని సూచించారు.

## జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారి ఎస్ పద్మకు శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టి యుటిఎస్ సంఘం



జగిత్యాల జూన్ 11 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారిగా బదిలీపై విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన ఎస్.పద్మకు పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యళ్ళ అమర్నాథ్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనాలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు జిల్లా ట్రెజరీ అధికారి పద్మ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ప్రయోజనాలకు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించే విషయంలో తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీవో మధు, ఎఫ్ఏఓ రమేష్,సీనియర్ అకౌంటెంట్లు సంతోష్ రెడ్డి,శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గోపా ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

-జూన్ 13వరకు గౌడ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 11 ( తెలంగాణ పత్రిక )




పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులను ప్రోత్సహించేందుకు గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ముందుకొచ్చింది. పెద్దపల్లి జిల్లాకు చెందిన పదో తరగతి విద్యార్థుల్లో 500కు పైగా మార్కులు సాధించిన వారికి ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. పురస్కారాలకు అర్హులైన విద్యార్థులు తమ మార్కుల మెమోలు మరియు అవసరమైన వివరాలను జూన్ 13 మధ్యాహ్నం 12 గంటలలోపు మంద రమేష్‌గౌడ్ (9849309888), కొక్కిస దేవేందర్‌గౌడ్ (998919842)లకు పంపించాలని సూచించారు. గడువులోగా అందిన దరఖాస్తులను మాత్రమే పరిశీలించి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు జూన్ 14న ఉదయం 10 గంటలకు గోదావరిఖనిలోని సాయిలీలా రెసిడెన్సీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారాలు, షీల్డ్ ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గౌడ సంఘ నాయకులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడం, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ పేర్కొంది. ఈ సమావేశంలో గోపా జిల్లాఅధ్యక్షులు మంద రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బందారపు యాదగిరిగౌడ్, కోశాధికారి కొక్కిస దేవేందర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అడ్డగుంట రాజేందర్‌గౌడ్, కార్యనిర్వహక కార్యదర్శి బుర్ర తిరుపతిగౌడ్, సంయుక్త కార్యదర్శి అంతటి చిరంజీవిగౌడ్, తిరుమల సురేందర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు బైరగోని రవీందర్‌గౌడ్, మంద శ్రీనివాస్‌గౌడ్ తదితరలు పాల్గొన్నారు

# అగ్నిపత్ ఆర్మీకి ఎంపికైననలుగురు దోమకొండ యువకుల కు సన్మానం

కామారెడ్డి,జూన్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలశీ గొట్టుముక్కల దోమకొండ గ్రామాలకు చెందిన నలుగురు యువకులు అగ్నిపత్ ఆర్మీకి ఎంపిక అయ్యారు. బండారు భాస్కర్,కూరపాటి శశాంక్, అబ్రబోయిన రణదీప్, పోతనేని ప్రవీణ్ ఎంపికైన వారిలో ఇద్దరు బండారు భాస్కర్,కూరపాటి శశాంక్ కు ఘనంగా శాలువాతో సన్మానించి స్వీటు తినిపించిన దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమాల్ గౌడ్. అనంతరం తిరుమల గౌడ్ మాట్లాడుతూ గతంలో గ్రంథాలయం చైర్మన్ గా పున్న రాజేశ్వర్ ఉన్నప్పుడు దోమకొండ గ్రంథాలయము సందర్శించినప్పుడు విద్యార్థులు కోచింగ్ సంబంధించిన బుక్స్ లేవు అనడం ద్వారా దాతల సహకారంతో ఒక్క లక్ష 80 వేల రూపాయలతో బుక్స్ లను దాతల సహకారంతో కొనివ్వడం జరిగిందని మరియు ప్రస్తుతం గ్రంథాలయం చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి దోమకొండకు గ్రంథాలయం కు సందర్శించినప్పుడు విద్యార్థుల కోరిక మేరకు కాంగ్రెస్ యువ నాయకులు ఇలియాస్ ఐ ఫై నెట్వర్క్, అందివ్వడం జరిగిందని మరియు 60 వేల బుక్సను దోమకొండ దాతల సహకారంతో కొనివ్వడం జరిగిందని ఈ సందర్భంగా మాట్లాడారు. కోచింగ్ ద్వారా విద్యార్థులు ఎంపిక అవ్వడం ద్వారామాజీ జెడ్పిటిసి తీగల తిరుమాల్ గౌడ్ సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీతారామ మధు, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు పిన్నం నాగేంద్ర వర్మ, నరసింహులు మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ వాణిజ్య గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 11 ( తెలంగాణ పత్రిక )




పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని ప్లకార్డులతో నిరసన చేపట్టారు . ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తూ అడ్డూఅదుపూ లేకుండా పెంచుతున్న పెట్రోల్, డీజిల్ వాణిజ్య (కమర్షియల్) గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు.అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు అనుకూలంగా ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అదనపు పన్నులు, సెస్సుల రూపంలో ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతోందని తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా, ధరల మంటపై ప్రజల ఆవేదనను ప్రతిబింబించే వివిధ నినాదాలతో కూడిన ప్లకార్డులను నిరసనకారులు ప్రదర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగి, మార్కెట్‌లో కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరల పెంపు వల్ల హోటల్ రంగ నిర్వాహకులు, క్యాటరింగ్ వ్యాపారులు, చిన్న తరహా వీధి వ్యాపారులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయి ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఎక్సైజ్ సుంకం, అదనపు సెస్సులను వెంటనే రద్దు చేయాలి.వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా తగ్గించి, చిన్న వ్యాపారాలను, హోటల్ కార్మికులను ఆదుకోవాలి.ఇంధన ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చి ప్రజలకు శాశ్వత ఉపశమనం కలిగించాలి.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండివైఖరిని వీడి, పెంచిన ధరలను తగ్గించకపోతే ప్రజా సంక్షేమం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను, కార్మిక వర్గాలను సమీకరించి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనల కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్,సీపెల్లి రవీందర్, జి జ్యోతి,మండల కమిటీ సభ్యులు మోదం పల్లి శ్రావణ్, ఆది కృష్ణ, కుమ్మరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెంబి మండలం గ్రామాల అభివృద్ధికి చర్యలు

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 11 (తెలంగాణ పత్రిక)





పెంబి మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. ఇటిక్యాల తండా, కోలం గూడా, చాకిరేవు, గమ్మెన ఎంగ్లాపూర్, ధూందారి, చేర్యాల కడెం మండలంలోని మిద్దెచింతల, అల్లంపల్లి, ఇస్లాంపూర్, అద్దాల తిమ్మాపూర్, తదితర గ్రామాల్లో పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఉన్న అడ్డంకులు తొలగించేలా తగు చర్యలు తీసుకునేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలకు కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగు పరిచేలా రెవెన్యూ భూమిలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించేలా చొరవ చూపుతామని చెప్పారు. నాణ్యమైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మెరుగైన రోడ్డు రవాణా కల్పించేందుకు అవసరమైన చోట ఐరన్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు తొలిగించాలని చెప్పారు. ఆయా గ్రామాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వివరించారు. ఎఎన్ఎం, ఆశాలు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. నిరంతరం పరిశుద్ధ్య పనులు కొనసాగించాలన్నారు. కోలం గూడాలో మొక్కలు నాటారు. అక్కడ నుంచి రోడ్డు సౌకర్యం లేని పలు గ్రామాలకు ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులతో కలిసి బైక్ పై పలు గ్రామాలు తిరిగారు. గమ్మెన ఎంగ్లాపూర్ గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు చేయనున్న ప్రదేశాన్ని పరిశీలించారు. టవర్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన గ్రామ రైతు చిన్నయ్యను అభినందించారు. స్థలాన్ని వెంటనే బిఎస్ఎన్ఎల్ కు అప్పగించి, పనులు ప్రారంభం చేయించి, గ్రామస్తులకు మొబైల్ సిగ్నల్స్ సమస్యలు తీరుస్తామన్నారు. రాళ్ళవాగు పై ఐరన్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.


**అధికారుల సమన్వయంతో ప్రజల సమస్యలు దూరం చేయాలి:**

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. పెంబి, కడెం మండలాలలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరిష్కరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పెంబి, కడెం మండలాలలో ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, వంతెనలు, సెల్ టవర్లు, తదితర మౌలిక సదుపాయాల కల్పన పనుల్లో అటవీ నిబంధనల కారణంగా ఆలస్యం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే పలుమార్లు సమస్యల పరిష్కారం పై అధికారులతో సమావేశాలు నిర్వహించడంతోపాటు, రెవెన్యూ శాఖ మంత్రి తో కూడా సమస్యల ప్రస్తావన జరిగిందని అన్నారు. త్వరలోనే మరోసారి మంత్రిని కలిసి, అటవీ అనుమతుల కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. అటవీ అధికారులు తమ పరిధిలో ఉన్న అంశాల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని వివరించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఇస్లాంపూర్ గ్రామంలో గ్రామపంచాయితీ, అంగన్వాడి భవనాలు ప్రారంభించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి., డిపివో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ శాఖల అధికారులు స్థానిక గ్రామాల ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల వారిగా సమస్యల పరిష్కారం కోసం యజెండాలో చేర్చి సమావేశం ఏర్పాటుకు కౌన్సిలర్లు వినతి

కామారెడ్డి ,జూన్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి అభివృద్ధి పై, వార్డుల వారిగా సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఎజెండాలో చేర్చి పూర్తి స్థాయి ఎజెండా తో వారం రోజుల్లోగా మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయాలి అని కౌన్సిలర్లు చైర్ పర్సన్ ను కోరారు. మున్సిపల్ సమావేశం అనంతరం బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ నేడు జరిగిన మున్సిపల్ సమావేశంలో చైర్ పర్సన్ ప్రవేశ పెట్టిన ఏకైక ఏజెండా కామారెడ్డి పట్టణ హౌసింగ్ బోర్డు స్మశాన వాటిక అభివృద్ధి పనులను చేయటానికి కలెక్టర్ గారి సూచన మేరకు వా= ఫౌండేషన్ కి



అనుమతుల అంశానికి బీజేపీ పూర్తి మద్దతు తెలపడం జరిగింది. కానీ అభివృద్ధి ప్రారంభించే ముందు డి పీ ఆర్ మున్సిపల్ ముందు ఉంచాలని కౌన్సిలర్లు కోరారు. అంతే కాకుండా నూతన మున్సిపల్ పాలక వర్గం ఏర్పాటు అయిన నాటి నుండి అభివృద్ధి పనులపై ఎలాంటి చర్చ జరగలేదని, పాత బిల్లులు ఇవ్వడంతోనే సమావేశాల కాలం గడిచిపోతుందని, వచ్చే రెండు మూడు రోజులు 49 వార్డు కౌన్సిలర్ ల ద్వారా వార్డు సమస్యలను తెలుసుకొని వాటిని ఆధారంగా చేసుకొని ఎజెండా తయారు చేసి మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయాలని బీజేపీ తరుపున కోరడం జరిగింది. అభివృద్ధి, సమస్యల పరిష్కారం గురించి ఆలోచించాలి కానీ బిల్లుల చెల్లింపుల గురించి సమావేశాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

## స్టైల్ ఫోటో ఢ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఘనంగా నిర్వహణ





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 11, తెలంగాణ పత్రిక

వేములవాడ పట్టణంలోని లహరి ఫంక్షన్ హాల్లో స్టైల్ ఫోటో ఢ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాపెల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా దిలీప్, కోశాధికారిగా సజ్జనం సురేష్ ఎన్నికయ్యారు. కోశాధికారి పదవికి జరిగిన పోటీలో సజ్జనం సురేష్ 119 ఓట్లు సాధించి విజయం సాధించగా, బెజ్జంకి నవీన్ 70 ఓట్లు పొందారు. అలాగే ఇతర పదవులకు జరిగిన ఎన్నికల్లో వేమన శ్రీకాంత్ 109 ఓట్లు, లాల రమేష్ 81 ఓట్లు సాధించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో గౌరవ అధ్యక్షుడు బోడ రవీందర్, జిల్లా అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధగోని సురేష్ గౌడ్, జిల్లా క్యాషియర్ సబ్బని ప్రకాష్ పాల్గొని ఎన్నికలను పర్యవేక్షించారు. అలాగే సుధాకర్, శేఖర్, భరత్, నరేష్, రాజు, కృష్ణతో పాటు పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్నికలను విజయవంతం చేశారు. నూతనంగా ఎన్నికైన పదాధికారులకు సభ్యులు అభినందనలు తెలియజేస్తూ, అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## వర్షాకాలం పంటల ప్రణాళిక, భాగంగా యూరియా నిల్వలపై సమీక్షా సమావేశం

-వ్యవసాయ అధికారులతో సమీక్ష.....ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 11:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో రానున్న వర్షాకాలం ఖరీఫ్ సాగు సీజన్ను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక, రైతులకు అవసరమైన యూరియా మరియు ఇతర ఎరువుల సరఫరాపై ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా, డీఏపీ మరియు ఇతర ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో సాగు విస్తీర్ణం, పంటల ఎంపిక, విత్తనాలు మరియు ఎరువుల అవసరాలపై అధికారులు వివరాలు అందించారు.







రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సమయానికి అందేలా వ్యవసాయ శాఖతో పాటు పీఏసీఎస్ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే యూరియా యాప్ సమయాలు---యూరియా యాప్ ఉదయం 6 గంటలకు మరియు సాయంత్రం 6 గంటలకు ఓపెన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అని సూచించారు. మండలాల వారీగా వేరు చేయాలి యూరియా యాప్ను మండలాల వారీగా సెపరేట్ చేసి నిర్వహించే విధానం అమలు చేయాలని సూచించారు. తద్వారా రైతులకు సౌకర్యవంతంగా సేవలు అందుతాయని పేర్కొన్నారు... సంబంధిత మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్తాం అని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓ లు , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి : వేముల మార్కండేయులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 11, తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో మండుతున్న ఎండల కారణంగా వడదెబ్బ, డీహైడ్రేషన్తో పలువురు ప్రాణాలు కోల్పోతున్న విషాదకర సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వేముల మార్కండేయులు అన్నారు. వేసవికాలంలో ముఖ్యంగా వృద్ధులు, కూలీలు, బాటసారులు తగినంత నీరు తాగకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజూ పత్రికలు, టెలివిజన్, సామాజిక మాధ్యమాల్లో వడదెబ్బ కారణంగా మరణాల వార్తలు కనిపిస్తున్నాయని





తెలిపారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే గ్రామ గ్రామాన చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా చల్లని తాగునీరు అందించాలని ఆయన కోరారు. ప్రస్తుతం తాగునీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఒక నీటి బాటిల్ ధర రూ.25 నుంచి రూ.30 వరకు ఉండగా, బస్టాండ్లు వంటి ప్రాంతాల్లో మరింత అధిక ధర చెల్లించాల్సి వస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో ఉచిత తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ ప్రజలు, ప్రయాణికులు, కార్మికులు, నిరుపేదలు ఎంతో ప్రయోజనం పొందుతారని వేముల మార్కండేయులు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# టెట్ అభ్యర్థులకు ప్రయాణ పరీక్ష

-సమీప కేంద్రాలు ఉన్నా 150-200 కి.మీ దూరంలో కేటాయింపు

నంగునూరు, జూన్ 11(తెలంగాణ పత్రిక):

తెలంగాణ టెట్-2026 అభ్యర్థులకు ప్రయాణ పరీక్షగా మారింది. టెట్ -2026 తొలి విడత ఈ నెల 16 నుంచి 22వ తేదీ వరకు జరుగుతుంది. ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాల కేటాయింపు అభ్యర్థులకు ఆందోళనకరంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా పేపర్-1, పేపర్-2లకు కలిపి మొత్తం 1.37 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వీరి కోసం 16 జిల్లాల్లో 61 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వారం రోజుల పాటు రోజుకు రెండు విడతలుగా పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే పరీక్షా కేంద్రాల కేటాయింపుపై పెద్ద ఎత్తున అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ నివాస ప్రాంతాలకు సమీపంలో పరీక్షా కేంద్రాలు అందుబాటులో ఉన్నప్పటికీ... 150 నుంచి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న కేంద్రాలను కేటాయించారని ఆరోపిస్తున్నారు. దీంతో పరీక్షకు హాజరయ్యేందుకు అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి రావడం వల్ల అదనపు ఖర్చులు, సమయాభావం, వసతి సమస్యలు తలెత్తుతున్నాయని అభ్యర్థులు వాపోతున్నారు. ముఖ్యంగా మహిళా అభ్యర్థులు, చంటి పిల్లల తల్లులు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే నిరుద్యోగులు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. పరీక్ష ఉదయం పూట జరిగే కేంద్రాలకు హాజరు కావాలంటే ముందు రోజే బయలుదేరి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని వాపోతున్నారు. కొన్ని జిల్లాల్లో పరీక్షా కేంద్రాలు ఉన్నప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోకుండా దూర ప్రాంత కేంద్రాలను కేటాయించడం పట్ల అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రాల కేటాయింపులో పారదర్శకత పాటించాలని, సాధ్యమైనంత వరకు సమీప జిల్లాల్లోనే కేంద్రాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల కోసం టెట్ నిర్వహించడం స్వాగతించదగ్గ విషయమే అయినప్పటికీ, కేంద్రాల కేటాయింపులో అభ్యర్థుల సౌకర్యాన్ని పరిగణనలోకి తీసుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. సమీప జిల్లాల్లో ఖాళీ కేంద్రాలు ఉన్నప్పటికీ సుదూర ప్రాంతాలకు కేటాయించడం వెనుక కారణాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని అభ్యర్థులు కోరుతున్నారు. సాంకేతిక కారణాలు, కేంద్రాల పరిమిత సంఖ్య వల్ల ఇలా జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నప్పటికీ, సాధ్యమైనంత వరకు సమీప కేంద్రాల్లోనే పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పరీక్షల నిర్వహణలో సౌకర్యవంతమైన ఏర్పాట్లు ఉంటేనే తాము ప్రశాంతంగా పరీక్షలు రాయగలుగుతామని అభ్యర్థులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ అంశాన్ని పునః సమీక్షించి అభ్యర్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్రాల మార్పునకు అవకాశం కల్పించాలని నిరుద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కామారెడ్డికిషాపింగ్ కి వెళ్లి తల్లితో సహా ముగ్గురు పిల్లలు అదృశ్యం



కామారెడ్డి, జూన్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

షాపింగ్ కోసం వెళ్ళిన తల్లి, కొడుకు, ఇద్దరు కూతుళ్లు మిస్సింగ్ అయిన సంఘటన కామారెడ్డి పట్టణంలో కలకలం సృష్టిస్తోంది. స్థానిక పట్టణ సీఐ నరహరి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన యాడారం లయ అలియాస్ శ్యామల (31), ఆమె కూతుళ్లు బిందు (17), దివిజ (8), కొడుకు శివ (13)తో కలిసి బుధవారం మధ్యాహ్నం కామారెడ్డి పట్టణంలో షాపింగ్ నిమిత్తం వెళ్లిందరన్నారు. షాపింగ్ ముగించుకుని ఆమె సోదరుని ఇంటికి వెళ్లి లంచ్ చేసి సాయంత్రం ఇంటికి వెళుతున్నామని చెప్పి ఆటోకి వెళ్లిందన్నారు. అయితే రాత్రి 8 గంటల వరకు బస్సుకు ఇంటికి వస్తామని చెప్పినప్పటికీ ఇంటికి వెళ్లలేదని, దీంతో ఆమె భర్త భాను ప్రకాష్ తన భార్య, ముగ్గురు పిల్లలు అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

## నేడు బాల కార్మిక వ్యతి రేక దినోత్సవం

లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,జూన్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతి సంవత్సరం జూన్ 12వ తేదీన బాల కార్మిక దినోత్సవ ంజరుపుకుంటారు. ఈ దినోత్సవం యొ క్క ముఖ్య ఉద్దేశం బాల కార్మికత్వాన్నినిర్మూలించడం పిల్లల హక్కులను కా పాడడం మరియు వారికి విద్యా ఆరోగ్యం వంటి ప్రా థమిక హక్కులుఅందేలా చూడడం బాల్యం అనేది ప్రతి మనిషి జీవితంలో అత్యంత అమూల్యమైన దశ. ఈ సమయంలో పిల్ల లు విద్యను అభ్యసిస్తూ తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలి కానీ పేదరి కం అజ్ఞానం సామాజిక సమానత్వంకారణాలవల్ల అనేకమందిపిల్లలుచదువు ను మానేసి పనుల్లో నిమగ్నం అవుతున్నారు ఇది వారి భవిష్యత్తును మాత్రమే కాదు దేశ అభి వృద్ధినిప్రభావితంచేస్తుంది. బాలకార్మికత్వం ఎక్కు వగా కూలి పనులు హోట లల్లో ,ఫ్యాక్టరీలు,గనులు, వ్యవసాయ రంగాల్లో కని పిస్తుంది. దీనివల్ల వారి ఆరోగ్యం దెబ్బతింటుంది మరియు వారి బాల్యం నశిస్తుంది. ప్రభుత్వం బా ల కార్మికత్వాన్ని అరిక ట్టేందుకు అనేకచట్టాలను అమలు చేస్తుంది విద్య హక్కు చట్టం, బాల కార్మి కులు నిరోధక చట్టం వం టిచర్యలుతీసుకున్నప్పటికీ ఈ సమస్య పూర్తిగా త గ్గలేదు. కాబట్టి ప్రజలుకూ డా ఈ విషయంలో చైత న్యవంతంతో ముందుకు రావాలిసమాజం పాత్ర క్రీయాశీలకమైంది.

## ఎస్.వి. మోడల్ హై స్కూల్ పూర్వ విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో విశిష్ట ప్రతిభ

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 11:(తెలంగాణ ప్రతినిధి):-



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎస్.వి.మోడల్ హై స్కూల్ పూర్వ విద్యార్థిని ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఇంప్రూవ్మెంట్ పరీక్షల్లో అసాధారణ ప్రతిభ కనబరిచి, 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకు పొందింది. విద్యార్థిని సాధించిన ఈ ఘన విజయం పాఠశాలకు, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు గర్వకారణమని పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యామ్ సుందర్ తెలిపారు. విద్యార్థిని కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల సమర్థమైన మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ అద్భుత విజయాన్ని సాధించగలిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే ఈ విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు.

## ఎస్సై కు సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 11.



కోటగిరి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో నూతనంగా ఎస్సైగా శ్రీనివాస్ పదవి బాధ్యతలు చేపట్టడంతో ఆయనకు ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ పోచిరాం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా సహాయ కార్యదర్శి పోచిరాం కోటగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ తో పాటు నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ విజయ్ లాలయ్య సంజు పోశెట్టి లడ్డు గంగారం నితిన్ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ప్రైవేటు పాఠశాలలో ఫీజులను నియంత్రించాలి

ముధోల్:11జూన్(తెలంగాణ పత్రిక)



ప్రైవేటు పాఠశాలలో ఫీజులను నియంత్రించాలని నిర్మల్ జిల్లా అధికార ప్రతినిధి మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ స్టేట్ కన్వీనర్ గాడేకర్ మహేష్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివించాలంటే భయపడే పరిస్థితులు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని అధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలన్నారు.నర్సరీ నుండే వేల రూపాయలు వసూలు చేస్తున్నారని మళ్ళీ అదనంగా పుస్తకాలు,యూనిఫాం, బస్సు ఫీజు వంటివి అన్ని కలిపి తడిసిమోపేడు చేస్తున్నారన్నారు.ఇంకా విద్యా సంస్థలు ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు,పుస్తకాలు అమ్మడాలు వంటివి యాజమాన్యాలు వ్యవహరిస్తున్నా యని అన్నారు. ఇప్పటికైన విద్యా శాఖ అధికారులు నిబంధనలు పాటించని పాఠశాలలను తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాలని లేని యెడల ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ కు సంజాయిషీ ఇచ్చిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి ,జూన్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)



ఇటీవల కామారెడ్డికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీంతో గురువారం గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్ లో క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై క్రమశిక్షణ కమిటీ సంఘం వైస్ చైర్మన్ శమ్మోహన్ ను కలిసి సంజాయిషీ ఇచ్చారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, కామారెడ్డి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే వివిధ అంశాలకు సంబంధించిన ప్రశ్నలకు కూడా చంద్రశేఖర్ రెడ్డి సమాధానం ఇచ్చారు.

## బిచ్కుంద అభివృద్ధే లక్ష్యంగా సమీక్ష సమావేశం

-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు



కామారెడ్డి, జూన్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పరిధిలోనిబిచ్కుంద మున్సిపాలిటీ కార్యాలయంలో బిచ్కుంద పట్టణ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు గురువారంసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర ప్రజా అవసరాలకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి త్వరితగతిన పరిష్కరించడంతో పాటు, బిచ్కుంద పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం బస్టాండ్ పరిసర ప్రాంతాన్ని పరిశీలించి వాటికి అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బస్వాపూర్ లో 60 గొర్రెల మృతితో బాధిత కుటుంబానికి భారీ నష్టం

కామారెడ్డి , జూన్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాభిక్కనూర్ మండలంబస్వాపూర్ గ్రామానికి చెందిన కందూరి సాయిలు సుమారు 60 గొర్రెలు గుర్తుతెలియని వ్యాధి బారిన పడి మృతి చెందాయి. దీనితో సుమారు పది లక్షల మేర నష్టం సంభవించినట్లు అంచనాలు. ఈ విషాదకర ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సందర్భంగా బస్వాపూర్ సర్పంచ్ తుడుం పద్మ-స్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే ఈ విషయాన్ని షబ్బీర్ ఆలీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి తగిన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు , గ్రామస్థులు పాల్గొని బాధిత కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు .

## జూన్ 14న జరిగే జిల్లా వ్యవసాయ కార్మిక మహాసభలను విజయవంతం చేయాల

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 11, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న జిల్లా వ్యవసాయ కార్మిక మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సభలో వ్యవసాయ కూలీలకు ఏడాదికి 200 రోజుల ఉపాధి కల్పించాలని, రోజువారీ వేతనాన్ని రూ.600గా నిర్ధారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నట్లు నాయకులు తెలిపారు.జూన్ 14న ఉదయం 11 గంటలకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న చేనేత వస్త్ర భవన్‌లో ఈ మహాసభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కూలీలు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సీపీఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్‌తో పాటు వ్యవసాయ కూలీలు బొజ్జ శ్రీనివాస్, బొజ్జ తిరుపతి, గుంటి రాజు, గుంటి జలంధర్, గాండ్ల వీరయ్య, పిట్టల జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## 100 బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ లతో ఐకాన్ హాస్పిటల్ వైద్య చరిత్రలో మరో మైలురాయి

-పేదల ప్రాణాల కాపాడటంమే మా లక్ష్యం

నల్గొండ జిల్లా బ్యూరో//జూన్ 11:(తెలంగాణ పత్రిక):-




నల్లగొండ వైద్య రంగంలో మరో చారిత్రాత్మక అడుగు ఐకాన్ హాస్పిటల్ లో 100 మెదడు కనితుల శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేశారు ఒకప్పుడు మెదడు కనితి (బ్రెయిన్ ట్యూమర్) అని నిర్ధారణ ఆయన వెంటనే నల్లగొండ జిల్లా ప్రజలు హైదరాబాద్ వంటి పెద్దా నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది కుటుంబ సభ్యులను వదిలి నెలల తరబడి అక్కడ ఉండాల్సి రావడం లక్షల రూపాయలు వైద్య ఖర్చులు భరించడం అనేక కుటుంబాలకు తీవ్రమైన ఆర్థిక మరియు మానసిక భారంగా మారేది. ఆ పరిస్థితిని మార్చాలని సంకల్పంతో నల్లగొండ లోనే అత్యాధునిక న్యూరో సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఐకాన్ హాస్పిటల్ నేడు మరో అరుదైన మైలు రాయిని చేరుకుంది ఇప్పటివరకు 100 గ్రీన్ ట్యూమర్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించింది విజయవంతంగా రోగులందరినీ చికిత్స అనంతరం ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేయడం నల్ల గొండ వైద్యచరితలో ఒక విశేష ఘట్టంగా నడిచింది ఈ 100 కేసుల్లో సాధారణ చికిత్సలతో పాటు అత్యంత క్లిష్టమైన మరియు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మెదడు కనితి కేసులు కూడా ఉన్నాయి హైదరాబాదులో ఇలాంటి శాస్త్రి చికిత్సలకు దాదాపు పది లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు అయ్యే సందర్భాల్లో ఉన్నప్పటికీ ఐకాన్ హాస్పిటల్ లో అదే స్థాయి వైద్య సేవలను చాలా తక్కువ ఖర్చుతో ప్రజల అందుబాటులోకి తీసుకువచ్చింది మా లక్ష్యం కేవలం స్పెషల్ చికిత్సలు చేయడం గ్రామీణ పట్టణ ప్రజల మధ్య ఉన్న వైద్య సమానతనం కల్పించడం ప్రపంచ స్థాయి సాంకేతికత ఆధునిక ఆపరేషన్ థియేటర్లు పక్షుల అభివృద్ధి పరికరాలు మరియు అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ రాజేష్ గారు మరియు డాక్టర్ శశాంక కోడే డాక్టర్ సాయి మౌనిక చిరు కూరి మరియు డాక్టర్ సాయి లావణ్య కడిమీ గారి నేతృత్వంలోని న్యూరో సర్జరీ మరియు క్రిటికల్ కేర్ దారం రమణ వైఫ్ ఆఫ్ శ్రీను, దామరచర్ల మండలం గ్రామం గారికి ఆపరేషన్ చేసి సురక్షంగా డిశ్చార్జ్ చేయడం జరిగింది బృందంతో రావడంతో పెద్ద నగరాల్లో లభించే చికిత్సను నల్లగొండ ప్రజలకు వారికి సొంత జిల్లాలోనే అందించాలని ఈ విజయానికి కారణం ప్రతి విజయవంతమైన చికిత్స వెనుక ఒక కుటుంబం తిరిగి ఆశ పొందింది ఒక తల్లి తన పిల్లలకు వద్దకు చేరుకున్న తండ్రి తన బాధ్యతలను తిరిగి స్వీకరించాడు తన భవిష్యత్తును మళ్ళీ నిర్మించుకునే అవకాశం పొందాడు ఈ వంద కేసులు కేవలం సంఖ్యా కాదు 100 కుటుంబాలకు తిరిగి లభించిన ఆశ మరియు ఆనందానికి ప్రత్యేక ఈ ప్రయాణంలో మనపై నమ్మకం ఉంచిన రోగుల వారి కుటుంబ సభ్యులు నల్లగొండ ప్రజల వైద్యులు మరియు నా మొత్తం సిబ్బందికి ఐకాన్ హాస్పిటల్ విద్యార్థులకు తెలియజేస్తుంది భవిష్యత్తులో కూడా మరి ప్రాథమిక న్యూరో సర్జరీ సేవలు అత్యవసర మెదడు మరియు వెన్నుపూస చికిత్సలు వైద్య ప్రమాణాలతో నల్గొండ కేంద్రంలో అందించడం ఆ బాధ్యతగా భావిస్తున్నాడు పెద్ద నగరాలకు మాత్రమే పరితమైన త్యాగనిత వైద్యం ఉంటుంది నల్లగొండ ప్రజలకు వారి ఇంటి వద్ద ఐకాన్ హాస్పిటల్ యొక్క సంకల్పం అని డాక్టర్ చెప్పారు

## గ్రామీణ విద్యార్థులకు కేఆర్ గైడెన్స్ ఉచిత మార్గదర్శకత్వం





నంగునూరు, జూన్ 11(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా ధూళిమిట్ట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొలుపుల రాములు నిర్వహిస్తున్న కేఆర్ గైడెన్స్ ఇంజనీరింగ్ కోర్సులపై ఉచితంగా అవగాహన కల్పిస్తోంది. ఇంటర్ ఎంపీసీ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యపై ఉచిత అవగాహన, మార్గదర్శక సేవలు అందిస్తూ ఆదరణ పొందుతోంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు సాగేందుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తోంది. వేలాది మంది విద్యార్థులకు దిక్సూచిగా నిలుస్తోంది. ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కోర్సులు, కళాశాలలపై అవాహన కల్పించేందుకు సిద్ధిపేట జిల్లా ధూళిమిట్టకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొలుపుల రాములు కేఆర్ గైడెన్స్ ఏర్పాటు చేశారు. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యా మార్గదర్శకత్వం అందించేందుకు 2020 సంవత్సరంలో దీనిని ప్రారంభించారు. సిద్ధిపేటలో అప్పటి మంత్రి తన్నీరు హరీశ్ రావు కేఆర్ గైడెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాటి నుంచి కేఆర్ గైడెన్స్ విద్యార్థులకు ఇంజనీరింగ్ ప్రవేశాలు, కళాశాలల ఎంపిక, కౌన్సెలింగ్ ప్రక్రియ, కోర్సుల ఎంపిక తదితర అంశాలపై ఉచిత సలహాలు అందిస్తోంది. ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు కౌన్సెలింగ్ పై ఉచిత మార్గదర్శనం చేస్తున్నారు. ఐదేళ్ల కాలంలో అయిదు చెందిన వేల మంది విద్యార్థులు కేఆర్ గైడెన్స్ సేవలను సద్వినియోగం చేసుకున్నారు. అనేక మంది విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలు ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో బీటెక్ సీట్లు సాధించారు. తమకు అభిరుచి కలిగిన కోర్సులను కేఆర్ గైడెన్స్ ద్వారా ఉత్తమ కళాశాలల్లో పొంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ప్రతి ఏటా ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ కు ముందు విద్యార్థులు, తల్లిదండ్రుల సందేహాలను కొలుపుల రాములు నివృత్తి చేస్తూ సరైన నిర్ణయాలు తీసుకునేందుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తు న్నారు. ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరే విద్యార్థులకు ఉచిత గైడెన్స్ అందివ్వడంలో కేఆర్ గైడెన్స్ తెలుగు రాష్ట్రాల్లో టాప్ లో నిలుస్తోంది. ప్రతి సంవత్సరం విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మాజీ మంత్రి టి.హరీశ్ రావు చేతుల మీదుగా సన్మానించే కార్యక్రమాన్ని కేఆర్ గైడెన్స్ నిర్వహిస్తోంది. విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతోంది. కేఆర్ గైడెన్స్ ద్వారా అందిస్తున్న విద్యా సేవలను మాజీ మంత్రి టి. హరీశ్ రావుతో పాటు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు మార్గద ర్శనం చేయడంతో పాటు, విద్యారంగంలో చేసిన సేవలకు కొలుపుల రాములు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. కేఆర్ గైడెన్స్ ద్వారా ఇంజనీరింగ్ కళాశాలల్లో కోర్సుల ఎంపికకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మార్గదర్శనం చేయడంతో పాటు, ఉత్తమ బోధనకు గుర్తింపుగా 2021లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. అప్పటి జిల్లా మంత్రి, ప్రస్తుత సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని స్వీకరించడం విశేషం. కేఆర్ గైడెన్స్ ద్వారా కొలుపుల రాములు ప్రస్తుతం పది వేల మంది విద్యార్థులకు విద్యా మార్గదర్శక సేవలు అందిస్తున్నారు. ఇందుకోసం పది వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేశారు. ఈ గ్రూపుల ద్వారా ఇంజనీరింగ్ విద్య, ప్రవేశాలు, కౌన్సెలింగ్‌కు సంబంధించిన తాజా సమాచారాన్ని నిరంతరం అందిస్తున్నారు.ఇంజనీరింగ్ విద్యపై ఉచిత మార్గదర్శనం కోసం ఇంటర్ ఎంపీసీ విద్యార్థులు తమను సంప్రదించవచ్చునని కేఆర్ గైడెన్స్ నిర్వాహకుడు కొలుపుల రాములు తెలిపారు. ఇందు కోసం 9908134366 నెంబర్ ను వాట్సాప్ ద్వారా సంప్రదించాలని చెప్పారు. వాట్సాప్ లో సంప్రదించిన విద్యార్థులను కేఆర్ గైడెన్స్ వాట్సాప్ గ్రూపుల్లో చేర్చి అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం అందజేస్తామని వెల్లడించారు.

## ఇంటర్ అడ్వాన్స్ ఫలితాలలో కేఎల్ఎన్ కళాశాల విద్యార్థులు విజయకేతనం

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 11:(తెలంగాణ పత్రిక):-

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ ఫలితాల్లో నల్గొండ జిల్లా మిర్యాలగూడ చెందిన కే.ఎల్.ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతం ఎగరవేశారు ఎంపీసీ భాగంలో శ్రావణి 468 మార్కులు అంజన 468 మార్కులు చంద్రలేఖ 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంక్స్ పొందారు హన్సిక 467 అక్షిత 467 వాణి 467 తో పాటు 460 కి పైగా 25 మంది మార్కులు సాధించారు అదేవిధంగా బైపిసి విభాగంలో మూడు 430 మార్కులు పైగా పదిమంది విద్యార్థులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్ తెలిపారు. ఉత్తమ మార్కులు సాధిం చిన విద్యార్థులు కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్ డైరెక్టర్లు నరేందర్ రెడ్డి హనుమంత రెడ్డి పి ఎల్ ఎన్ రెడ్డి అభి నందించారు.



# జనగణన - 2027 మొదటి దశలో రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం

-రాజన్న సిరిసిల్ల వ్యాప్తంగా జనగణన విజయవంతంగా పూర్తి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 11, తెలంగాణ పత్రిక



జనగణన -2027 లో భాగంగా మొదటి దశ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ ప్రక్రియలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. జనగణన-2027లో భాగంగా నిర్వహించిన తొలి దశ గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం 2026 మే 11న ప్రారంభమై జూన్ 9న ముగిసిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 12 మండలాలు, 2 మున్సిపాలిటీల్లో జనగణన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. 1,126 హౌస్ లిస్టింగ్ బ్లాకులు, 1,025 మంది ఎన్యూమరేటర్లు, 173 మంది సూపర్‌వైజర్లు పాల్గొని, జిల్లా వ్యాప్తంగా 2 లక్షలకు పైగా జనగణన గృహాలు లెక్కించారని అన్నారు. జనగణన మొదటి దశలో చేపట్టిన గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం, 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్న జనాభా గణనకు ప్రాథమిక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు.అలాగే మొదటి దశ జనగణనలో భాగంగా వచ్చే నెలలో జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన రెవెన్యూ గ్రామాల వారీ మౌలిక సదుపాయాలు, సౌకర్యాలకు సంబంధించిన సమాచారాన్ని గ్రామ స్థాయి అధికారుల ద్వారా సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. జనగణన కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులో పూర్తి చేయడంలో సహకరించిన ఛార్జ్ అధికారులు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# బత్తాయి నిమ్మ రైతులకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలి

-రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తాం
-టిఆర్ఎస్ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత

మాడుగులపల్లి//నల్గొండ//జూన్ 11:(తెలంగాణ పత్రిక):-



మాడ్గులపల్లి మండలంలోని ఇందుగుల గ్రామంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత బత్తాయి తోటలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు సమస్యలపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో స్థానిక రైతులు, బత్తాయి రైతుల ఇబ్బందులను వివరించడంతో, వారి పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆమె గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బత్తాయి రైతులతో మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు .నల్గొండ జిల్లాలో బత్తాయి, నిమ్మ, పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసిన కవిత, ముఖ్యమంత్రి ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి, పంటలకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బత్తాయి రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారి తరఫున పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

# రైతులపై రూ.1,200కోట్ల భారం మోపిన ప్రభుత్వం





-వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి
-రైతు సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం
-కౌలు రైతులకు రైతు భరోసా అందించాలి
-టిఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

నల్గొండ జిల్లా బ్యూరో//జూన్ 11:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా కేంద్రంలోని హోటల్ మనోరమాలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన, రైతు సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశంలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తరుగు, రవాణా, ప్యాకింగ్ పేరుతో రైతులపై రూ. 1,200 కోట్లకు పైగా భారం మోపిన ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించి పారిశ్రామికవేత్తలకు కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా క్రాప్ కాలనీలు ఏర్పాటు చేయాలని, రైతు సంఘాలు బలోపేతం కావాలని, పంటలకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కౌలు రైతులను గుర్తించి రైతు భరోసా అందించాలని, రైతు కూలీలకు హామీ ఇచ్చిన రూ. 12 వేల ఆర్థిక సాయం వెంటనే విడుదల చేయాలని కోరారు. యూరియా కొరత, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి 10 తీర్మానాలు ఆమోదించినట్లు వెల్లడించిన కవిత, భవిష్యత్‌లో ఉమ్మడి కార్యాచరణతో ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు హామీ ఇచ్చిన ఉద్యోగాలను భర్తీ చేయాలని, జీవో 46ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 2న ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించే ఉద్యమ కార్యక్రమానికి నల్గొండ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# చివరి దశ ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
-వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలి
-మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి జూన్ 11జగిత్యాల:



జిల్లాలో చివరి దశలో ఉన్న వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా బీర్ పూర్ మండల కేంద్రం, నరసింహుల పల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్.డి.వో మధుసూదన్, తహసిల్దార్, ఎంపిడివో, ఎంపివో, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో పెరిగిపోతున్న ఒంటరి మహిళల సంఖ్య

దేశంలో దక్షిణాది రాష్ట్రాల లోనే మహిళలు అధికం
తెలంగాణ,ఏపీలోపురుషుల కంటే 4-5 రెట్లు ఎక్కువ ఒంటరి మహిళలు
దేశం అంతా పట్టణాల్లో తెలంగాణలో మాత్రం పల్లెల్లో?
ఒంటరి మహిళల సంఖ్య పెరిగిపోతుండటం ఆందోళకర అంశం
తెలంగాణ,ఏపీలోపురుషుల కంటే 4-5 రెట్లు ఎక్కువ ఒంటరి మహిళలు
మహిళలజాబితాలోమొదటి స్థానంలోతమిళనాడు రెండో స్థానంలోకేరళం
కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో బాల్యవివాహాల దురాచారం
పట్టణ, గ్రామీణ మహిళల వివాహ వయసులో తేడాలు

(తెలంగాణ పత్రిక):-

దేశంలో ఒంటరి మహిళల సంఖ్య పెరుగుతోంది. తెలంగాణ, ఏపీలో పురుషుల కంటే 4-5 రెట్లు ఎక్కువ మంది మహిళలు ఒంటరిగా జీవిస్తున్నట్లు ఎస్ఆర్ఎస్-2024 నివేదిక వెల్లడించింది.

దేశంలో ఒంటరి మహిళల సంఖ్య పెరిగిపోతుండటం ఆందోళకర అంశం

దేశంలో ఒంటరి మహిళల సంఖ్య పెరిగిపోతుండటం ఆందోళకర అంశం గా దేశం లో ఒంటరి మహిళల సంఖ్య పెరిగిపోతుండటం ఆందోళకర అంశంగా కనిపిస్తుంది. భాగస్వామి తోడు లేని ఒంటరి మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో అందులోనూ తెలుగు రాష్ట్రాలలో ఈ సంఖ్య చాలా ఎక్కువగా ఉండటం గమనార్హం. విడాకులు తీసుకున్నవారు భర్త చనిపోయినవారు భర్తకు దూరంగా ఒంటరిగా ఉంటున్న మహిళల శాతం జాతీయ సగటు కంటే దక్షిణాదిలోనే ఎక్కువగా ఉన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఎస్ఆర్ఎస్-2024 నివేదిక వెల్లడించింది. దేశంలో ఒంటరిగా జీవిస్తున్న మహిళలు (5.4%) పురుషుల (1.6%) కంటే రెండున్నర రెట్లు ఎక్కువగా ఉన్నట్లుగా నివేదిక వెల్లడించింది.

మహిళలజాబితాలోమొదటి స్థానంలోతమిళనాడు రెండో స్థానంలోకేరళం

దేశంలో తమిళనాడు ఒంటరి మహిళలజాబితాలో మొదటి స్థానంలో, కేరళం రెండో స్థానంలో నిలిచింది. తమిళనాడులో ఒంటరి మహిళల శాతం 11.6% ఉంది. ఇది జాతీయ సగటు 5.4% కంటే రెండింతలు ఎక్కువ. కేరళం (10.4%), కర్ణాటక (8.6%)ల్లో మహిళల్లో ఒంటరి జీవనం జాతీయ సగటును మించిపోయింది. అన్ని రాష్ట్రాల్లోనూ పురుషుల కంటే మహిళలు 4--5 రెట్లు ఎక్కువగా ఒంటరిగా జీవిస్తున్నట్లు నివేదిక స్పష్టం చేసింది. దక్షిణాది రాష్ట్రాల్లో విద్యాశాతం, ఆర్థిక స్వాతంత్ర్యం ఎక్కువగా ఉండటమే విడాకులు, ఒంటరి జీవనానికి కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఆర్థికంగా స్థిరపడిన మహిళలు రాజీ పడి జీవించేందుకు ఇష్టపడకపోవడం కూడా ప్రధాన కారణంగా చెబుతున్నారు. పురుషుల్లో అధిక మరణాల రేటు, మహిళలతో పోల్చితే ఆయు ప్రమాణం తక్కువగా ఉండడం వల్ల వారి భార్యలు ఒంటరిగా మారుతున్నారని విశ్లేషిస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో ఒంటరి పురుషుల కంటే ఒంటరి మహిళలే ఎక్కువ

ఒంటరి పురుషుల కంటే తెలుగు రాష్ట్రాలలో ఒంటరి గా మహిళల సంఖ్య అధికం గా ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒంటరి మహిళల సంఖ్య, పురుషులతో పోలిస్తే దాదాపు 4 నుంచి 5 రెట్లు ఎక్కువగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒంటరి మహిళలు 8.0%, పురుషులు 2.1% ఉన్నారు. తెలంగాణలో మహిళలు 7.6%, పురుషులు 1.6% నమోదయ్యారు.

తగ్గిన సంతానోత్పత్తి రేటు

ఇప్పటికే తెలుగు రాష్ట్రాలలో సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) జాతీయ సగటు 1.9 కంటే తక్కువగా నమోదైనట్లు ఈ రిపోర్టు చూపుతోంది. ఒక సమాజంలో జనాభా పెరగకుండా, తరాలు సమతుల్యంగా సాగాలంటే సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) 2.1గా ఉండాలి. దీన్నే స్థిరత్వ రేటు అంటారు.తెలుగు రాష్ట్రాల్లో ఈ రేటు చాలా కిందకు పడిపోయింది. ఆంధ్రప్రదేశ్ సంతానోత్పత్తి రేటు 1.4 కు చేరగా, తెలంగాణ టీఎఫ్ఆర్ 1.5గా ఉంది. అంటే జాతీయ సగటు 1.9 కంటే తెలుగు రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉంది. కేరళలో 1.3, తమిళనాడు 1.3, కర్ణాటక 1.5 టీఎఫ్ఆర్ ఉండగా బిహార్ (2.9), ఉత్తరప్రదేశ్ (2.6) వంటి ఉత్తర భారత రాష్ట్రాలు ఇంకా అధిక సంతానోత్పత్తి రేటుతో సవాలు ఎదుర్కొంటున్నాయి.

దేశం అంతా పట్టణాల్లో తెలంగాణలో మాత్రం పల్లెల్లో?

ఎస్ఆర్ఎస్ నివేదిక ప్రకారం దేశంలోని పట్టణ ప్రాంతాల్లో (20.9 శాతం) కంటే గ్రామీణ ప్రాంతాల్లోనే (25.6 శాతం) పిల్లల సంఖ్య ఎక్కువగా ఉంది. కానీ, తెలంగాణలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొనడం విచిత్రం. తెలంగాణ పల్లెల్లో 0-14 ఏళ్ల పిల్లల వాటా 19.8 శాతమే కాగా, నగరాల్లో 21.2 శాతంగా ఉంది. తెలంగాణ, ఢిల్లీ మినహాయించి దేశం మొత్తంలోనూ పట్టణాల కంటే పల్లెల్లోనే పిల్లల సంఖ్య ఎక్కువగా ఉంది. ఆంధ్రలో గ్రామీణ ప్రాంతాలు, అర్బన్ ఏరియాల్లో సమానంగా పిల్లల వాటా (19శాతం) ఉంది.

ఒంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో
ఇంకా బాల్య వివాహాల దురాచారం

కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఎస్ఆర్ఎస్-2024 నివేదికలో మహిళల వివాహ వయసుకు సంబంధించి కూడా కీలక అంశాలు వెలుగుచూశాయి. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు తగ్గుతున్నప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో ఇంకా కొనసాగుతున్నాయని వెల్లడైంది. జాతీయ స్థాయిలో 2.1 శాతం మంది బాలికలకు 18 ఏళ్ల లోపే వివాహం జరుగుతోంది. పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా 6.3 శాతం, జార్ఖండ్‌లో 4.9 శాతం బాల్య వివాహాలు నమోదయ్యాయి. ఢిల్లీ, కేరళ రాష్ట్రాల్లో బాల్య వివాహాలు దాదాపు సున్నా స్థాయికి చేరుకోవడం విశేషం. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో మహిళల సగటు వివాహ వయసు కూడా ఎక్కువగా ఉంది. కేరళలో మహిళల సగటు పెళ్లి వయసు 24.5 ఏళ్లు కాగా, జాతీయ సగటు 23.1 ఏళ్లు మాత్రమే. ఆలస్యంగా పెళ్లి చేసుకోవడం కూడా మహిళల జీవిత చక్రంపై ప్రభావం చూపుతుంది.

# నన్నెవరూ ఏమిచేయలేరు

**-డబ్బులు ఎగనామం పెట్టే ఆలోచనలో ఆర్పీ**

తెలంగాణ పత్రిక ప్రతినిధిజూన్ 11 వేములవాడ ప్రతినిధి :



వేములవాడ ప్రాంతం గాంధీనగర్ లోని ఓ మహిళా సంఘం ఆర్పీ వ్యవహారశైలి ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న స్త్రీనిధి రుణాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అట్టి ఆర్పీ ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రూపు సంఘ సభ్యుల పేర్లపై తీసుకున్న రుణాల లెక్కల్లో ఒక్క గ్రూపులోనే 13 లక్షల రూపాయలు అవినీతికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మిగతా గ్రూపు లలో కూడా డబ్బులు సుమారు 28 లక్షల రూపాయలు తన స్వంతానికి వాడుకోవడం తో సంఘ సభ్యులు పలుమార్లు ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నట్లు సమాచారం. రుణాల పంపిణీ, వసూళ్లు, ఖాతాల నిర్వహణలో పారదర్శకత లేకపోవడంతో సభ్యుల్లో అసంతృప్తి పెరుగుతోంది. కొందరు సభ్యులు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేక పోతున్నారు. విచారణ చేపట్టిన స్త్రీనిది సంబంధిత అధికారులు ఇప్పటివరకు సంబంధిత ఆర్పీ ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రూపుల నుండి ఎంత డబ్బులు అవినీతికి పాల్పడిందో సమాచారాన్ని గోప్యంగానే ఉంచారు. మరోవైపు అధికారుల సూచనలు, నిబంధనలను కూడా ఆర్పీ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అధికారుల పర్యవేక్షణను సైతం లెక్కచేయడం లేదని సభ్యులు చర్చించుకుంటున్నారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో నమ్మకం పెంచాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తులే ఇలాంటి ఆరోపణలకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి నిజానిజాలు తేల్చాలని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. ఆర్పీ ని విధులనుండి తప్పిస్తే అవినీతికి పాల్పడిన సొమ్ము ప్రభుత్వానికి జమచేయవలిసి న అవసరం ఉండదని భావిస్తున్నట్టు సంఘ సభ్యులు ఆరోపిస్తున్నారు డబ్బులు జామచేయకపోతే నన్నెవరూ ఏమి చేయలేరు అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నదని అధికారులంటే చిన్నచూపని పలువురు సంఘ సభ్యులు చర్చించుకుంటున్నారు.

# సోని విజన్ షాపులో జరిగిన ఫోన్ల చోరీ

**-కీలక ఆధారాలు, వేలిముద్రలను సేకరిస్తున్న క్లూస్ టీమ్**

**-ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్...**



తెలంగాణ పత్రిక ప్రతినిధి జూన్ 11 ఖమ్మం

ఖమ్మం నగరంలోని ప్రముఖ విక్రయ కేంద్రమైన 'సోని విజన్' షోరూమ్‌లో అర్ధరాత్రి దాటిన తర్వాత చోరీ జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు ెలుసుకున్నారు. నిందితులను పట్టుకునేలా పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుర్తుతెలియని దుండగులు షాపు తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి, స్టాక్ రూమ్‌లో భద్రపరిచిన విలువైన అధునాతన మొబైల్ ఫోన్లు చోరీ జరిగినట్లు యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను సేకరిస్తున్నారు. షాపు పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.



# హైదరాబాద్-ముంబై మధ్య బుల్లెట్ ట్రైన్

-**మొదటిపేజీ తరువాయి:**

ేశవ్యాప్తంగా ఏడు బుల్లెట్ రైలు కారిడార్లను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో మొట్టమొదటి ప్రాజెక్ట్ అహ్మదాబాద్-ముంబై పనులు జరుగుతోండగా.. హైదరాబాద్-ముంబై ప్రాజెక్టుపై కీలక అప్డేట్ వచ్చింది. ఈ ప్రాజెక్ట్ డీపీఆర్ పనులు పూర్తయ్యాయి. దీంతో త్వరలోనే పనులను మొదలుపెట్టే అవకాశముంది .దేశంలో బుల్లెట్ రైళ్లను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం శరవేగంగా పనులు చేపడుతోంది. ఇప్పటికే ఏడు కారిడార్లను ప్రకటించగా.. వీటి పనులను త్వరలో ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్-ముంబై బుల్లెట్ రైలు కారిడార్‌పై కీలక అప్డేట్ వచ్చింది. దీనికి సంబంధించిన డీపీఆర్ రిపోర్ట్ పూర్తయింది. దీంతో త్వరలోనే ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం ముంబై-హైదరాబాద్ మధ్య రైలు ప్రయాణానికి 15 గంటల సమయం పడుతుంది. అదే బుల్లెట్ రైలు కారిడార్ పూర్తయితే మూడు గంటల్లోనే చేరుకోవచ్చని రైల్వే వర్గాలు చెబుతున్నాయిహైదరాబాద్-ముంబై ప్రాజెక్టుపై అప్డేట్ దాదాపు ఈ కారిడార్‌లో గంటకు 300 కిలోమీటర్ల వేగంతో హైస్పీడ్ బుల్లెట్ రైళ్లు



నడుస్తాయి. 2 గంటల 55 నిమిషాల్లోనే ముంబై-హైదరాబాద్ మధ్య ప్రయాణం చేయవచ్చు. అలాగే 3 గంటల 13 నిమిషాల సమయం పటటే మల్టీ స్టాప్ ఆప్షన్ కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కారిడార్‌కు సంబంధించి స్టేషన్లు, గరిష్ట వేగం, మార్గం వివరాల విషయానికొస్తే.. మూడు రాష్ట్రాల గుండా ఈ కారిడార్ వెళుతుంది. మహారాష్ట్రలో 457 కిలోమీటర్లు, కర్ణాటకలో 121 కిలోమీటర్లు, తెలంగాణలో 93 కిలోమీటర్ల మేర కారిడార్ విస్తరించి ఉంటుంది. మొత్తం 14 స్టేషన్లను నిర్మించనున్నారు. విక్రోలి, థానే, నవీ ముంబై, లోనావాలా, పింప్రి-చించ్వాడ్, బారామతి, పంథర్ పూర్, షోలాపూర్, కలబురగి, కోకాపేట, శంషాబాద్ స్టేషన్లు ఉంటాయి. మహారాష్ట్రలో అత్యధిక స్టేషన్లు ఉండనున్నాయి. ఇక శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఈ కారిడార్ నిర్వహణ కోసం పెద్ద డిపో నెలకొల్పనున్నారుమొట్టమొదటి కారిడార్ పనుల్లో పురోగతి దేశంలోనే మొట్టమొదటి హైస్పీడ్ బుల్లెట్ రైలు కారిడార్ ప్రాజెక్ట్ అయితే ముంబై-అహ్మదాబాద్ పనుల్లో పురోగతి లభించింది. మహారాష్ట్రలో మూడో పర్వత సొరంగం తవ్వకం ఇటీవల పూర్తఅయింది. పాల్ఘర్ జిల్లాలోని దహను తాలూకాలోని అంబేసరి గ్రామంలో భారీ సొరంగం తవ్వకం పనులు పూర్తయ్యాయి. ఈ విషయాన్ని మంగళవారం నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రకటించింది. ఈ సొరంగం 417 మీటర్ల పొడవు, 14.4 మీటర్ల వెడల్పుతో ఉంటుంది. ఇక ఈ ప్రాజెక్టులో భాగంగా గుజరాత్‌లో 130 మీటర్ల ఉక్కు వంతెన నిర్మాణం కూడా పూర్తయింది. ఈ కారిడార్ 508 కిలోమీటర్ల మేర ఉంటుంది. 12 స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. మహారాష్ట్ర, గుజరాత్ మీదుగా ముంబై-అహ్మదాబాద్‌ను కలుపుతుంది. వచ్చే ఏడాదిలో ఈ కారిడార్‌లో బుల్లెట్ రైలును ప్రారంభించాలని కేంద్రం సన్నాహాలు చేస్తోంది. వచ్చే ఏడాది ఆగస్ట్ 15న తొలి రైలును పట్టాలెక్కించాలని చూస్తోంది. దీంతో ఈ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా చేపడుతున్నారు. సొరంగం పనులన్నీ పూర్తవ్వడంతో ఈ కారిడార్ పనులు మరింత పుంజుకోనున్నాయి.

# దేశంలోనే నెం.1.. విద్యుత్ వినియోగంలో తెలంగాణ సరికొత్త రికార్డ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

దేశంలో విద్యుత్ వినియోగ వృద్ధి రేటులో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. గృహ, పారిశ్రామిక రంగాలు వేగంగా విస్తరిస్తుండటం.. దీనికి తోడు వ్యవసాయ రంగానికి డిమాండ్ భారీగా పెరగడంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో రికార్డు స్థాయిలో 20.5 శాతం విద్యుత్ వినియోగ వృద్ధి నమోదైంది. మొత్తం 8,953 మిలియన్ యూనిట్ల వినియోగంతో జాతీయ స్థాయిలో తెలంగాణ మొదటి స్థానాన్ని దక్కించుకుందిదతెలంగాణ రాష్ట్రం పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా దూసుకుపోతోందనడానికి నిదర్శనంగా మరో అరుదైన రికార్డు నమోదైంది. దేశంలోనే విద్యుత్ వినియోగ వృద్ధి రేటులో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాది ఏప్రిల్ నెల గణాంకాల ప్రకారం.. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో కరెంట్ వినియోగం ఏకంగా 20.5 శాతం వృద్ధిని నమోదు చేసి దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది. ఈ జాబితాలో బిహార్ రెండో స్థానంలో నిలవగా, కర్ణాటక మూడో స్థానాన్ని, పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాయి

**రికార్డు స్థాయికి చేరిన డిమాండ్**

రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత పెరగడం, ఐటీ రంగా విస్తరణ, పారిశ్రామికాభివృద్ధి కారణంగా కరెంట్



డిమాండ్ మునుపెన్నడూ లేని విధంగా పెరిగింది. ఏప్రిల్ నెలలో మొత్తం విద్యుత్ వినియోగం ఏకంగా 8,953 మిలియన్ యూనిట్లకు చేరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గృహ, పారిశ్రామిక అవసరాలతో పాటు వ్యవసాయ రంగానికి డిమాండ్ భారీగా పెరగడమే ఇందుకు ప్రధాన కారణం

**1.40 కోట్లు దాటిన గృహ కనెక్షన్లు**

రాష్ట్రంలో మౌలిక వసతులు, గృహ నిర్మాణ రంగం వేగంగా విస్తరిస్తుండటంతో గృహ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య సరికొత్త మైలురాయిని దాటింది. ప్రస్తుతం తెలంగాణలో మొత్తం గృహ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 1.40 కోట్లు దాటింది. గత ఒక్క ఏడాదిలోనే రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 3.11 లక్షల గృహ కనెక్షన్లు పెరగడం గమనార్హం

**అన్నదాతకు అండగా..**

తెలంగాణలో వ్యవసాయ రంగానికి కరెంట్ సరఫరా అత్యంత కీలకంగా మారింది. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరగడంతో బావుల కింద, బోర్ల కింద నడిచే మోటార్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయ బోర్లకు ఉన్న మొత్తం విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 30.36 లక్షలకు చేరింది. గత ఏడాది కాలంలోనే అదనంగా 1.08 లక్షల కొత్త వ్యవసాయ కనెక్షన్లను ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న మొత్తం విద్యుత్‌లో సింహభాగం, అంటే దాదాపు 40 శాతం విద్యుత్‌ను కేవలం వ్యవసాయ రంగానికే ఉచితంగా పంపిణీ చేస్తుండటం విశేషం. దేశంలోనే అత్యధిక వ్యవసాయ బోర్ల కనెక్షన్లు కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది.

**క్యూలో మరో లక్ష మంది రైతులు..**

రాష్ట్రంలో వ్యవసాయానికి డిమాండ్ ఏ రేంజ్‌లో ఉందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ. ఇప్పటికే 30 లక్షలకు పైగా కనెక్షన్లు ఉండగా, కొత్తగా కరెంట్ కనెక్షన్ల కోసం మరో లక్ష మంది రైతుల నుంచి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. సాగునీటి లభ్యత పెరగడం, కొత్త భూములు సాగులోకి రావడంతో ఈ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు

# ఖమ్మం చిన్నారిపై అఘాయిత్యం అత్యంత దారుణం

**-శాంతిభద్రతల వైఫల్యానికి సజీవ సాక్ష్యం...**

**-నిమ్స్‌లో బాధితురాలికి బీజేపీ నేతల పరామర్శ..**

**-ప్రభుత్వ నిర్లక్ష్యంపై ధ్వజం...**

తెలంగాణ పత్రిక ప్రతినిధిజూన్ 11 ఖమ్మం

హైదరాబాద్:ఖమ్మంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన పైశాచిక అత్యాచార ఘటన సభ్యసమాజాన్ని తలదించుకునేలా చేసిందని, రాష్ట్రంలో కుప్పకూలిన శాంతిభద్రతలకు ఇది సజీవ సాక్ష్యమని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. దారుణానికి గురై ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకుల బృందం పరామర్శించింది. ఈ బృందంలో రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం జిల్లా ప్రభారీ బద్దం మహిపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు,రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్,నంబూరి రామ లింగేశ్వరరావు తదితరులు ఉన్నారు. నేరుగా ఆసుపత్రికి చేరుకున్న వీరు బాలిక పరిస్థితిని చూసి తీవ్రంగా చలించిపోయారు. అభం శుభం తెలియని పసికందు రెండు చేతులు విరిగిపోయి, తిరిగి నడవలేని దీనస్థితిలో ఉండటం హృదయ విదారకమని, ఆ పాప తిరిగి సాధారణ స్థితికి రావడం కష్టమని వైద్యులు చెబుతుండటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. అనంతరం నిమ్స్ వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి, బాలిక ప్రాణాలను కాపాడేందుకు ఎటువంటి లోటు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు. ఇంత ఘోరం జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత అమానవీయంగా ఉందని బీజేపీ నేతలు మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి, ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ ఆ పేద కుటుంబానికి కనీస పట్టింపు లేకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్ష నేతలు వస్తున్నారంటే వంద మంది పోలీసులను మోహరించడంపై ఉన్న శ్రద్ధ, ఆ పసిపాపకు ఉచితంగా మందులు ఇప్పించడంపై ప్రభుత్వానికి లేకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, పౌరులను కాపాడాల్సిన సైబర్ సెక్యూరిటీ వింగ్ ఎక్స్ ఖాతా, వెబ్‌సైట్ హ్యాక్ అవ్వడమే ఈ ప్రభుత్వ చేతకానితనానికి అద్దం పడుతోందని నేతలు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు ఐదారు పోక్సో కేసులు నమోదవుతున్నాయని, వికారాబాద్ జిల్లాలోని యాలాల్, బొంరాస్‌పేట్, బషీరాబాద్, మోమిన్‌పేటతో పాటు నిర్మల్‌లో జరిగిన వరుస దాడులే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్సీఆర్బీ డేటా ప్రకారమే 2024లో 2200గా ఉన్న పిల్లలపై దాడుల కేసులు, ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 2025 నాటికి ఏకంగా 2400కు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అమానుష ఘటనకు పాల్పడిన నిందితుడు గౌస్ పాషాకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని నేతలు



ఆరోపించారు. గతంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలు ఉండగా, ఇప్పుడు మంత్రి తుమ్మల అండతోనే రెచ్చిపోతున్నారని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో బోనకల్, చింతకాని, ఖమ్మం టౌన్‌లో కేవలం మూడు నెలల వ్యవధిలోనే ఇలాంటి ఘటనలు మూడు జరిగినా పాలకులు పట్టించుకోలేదని, బాధితులను బెదిరించి బయటకు రాకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపై ఇలాంటి ఘటనలను బీజేపీ ఏమాత్రం సహించదని హెచ్చరించారు. తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి ఈ దారుణానికి పాల్పడిన మృగాలను ఉరితీయాలని, అప్పుడే ఇలాంటి తప్పులు చేయాలంటే భయపడతారని డిమాండ్ చేశారు. అలాగే, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు, బాలిక పూర్తిగా కోలుకునే వరకు అయ్యే శస్త్రచికిత్సలు, ఉచిత వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరించాలని నేతలు స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామని బీజేపీ నేతలు భరోసా ఇచ్చారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143